



Truth of News

PRGI Reg No: APTEL/26/A4782

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



అన్నమయ్య జిల్లా | సంపుటి: 01 | సంచిక : 350 | శుక్రవారం 10 జూలై 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## మోడీ గో హోం

- ఆస్ట్రేలియా పర్యటనలో మోడీకి నిరసన సెగ
- భారత ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు
- మానవ హక్కుల సంఘాలు, ముస్లింలు, సిక్కులు, ఖలిస్తాన్ మద్దతుదారుల ఆందోళనలు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం




భారత ప్రధాని మోడీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా మెల్‌బోర్న్‌లో నిరసనలు చెలరేగాయి. ఆయన బస చేసిన హోటల్ వద్ద, మోడీ సభ జరిగే మార్వెల్ స్టేడియం బయట ప్రధానికి వ్యతిరేకంగా నిరసనకారులు నినాదాలు హోరెత్తించారు. మోడీ పాలనలో మానవ హక్కులపై దాడులను నిరసిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆందోళనల్లో మానవ హక్కులు, ముస్లిం సంఘాలు, ఖలిస్తాన్ మద్దతుదారులతో పాటు ఆస్ట్రేలియాలోని మితవాద గ్రూపునకు చెందిన కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. సిక్కు సమాజం, ముస్లింలపై వివక్ష? కొనసాగుతోందని ఆరోపిస్తూ ఖలిస్తాన్ మద్దతుదారులు, ముస్లిం సంఘాలు ఆందోళన చేపట్టాయి. మోడీతో

- మిగతా 2లో..

## చిక్కని దొంగలు

- అయోధ్య రామమందిర విరాళాల్లో నిబంధనల మార్పుతో నిలువు దోపిడీ
- తేలని చోరీ గుట్టు .. మధ్యంతర నివేదికలో సమాధానం లేని ప్రశ్నలెన్నో..
- దొంగతనం జరిగినట్టు సిట్ ధ్రువీకరణ .. 40 రోజుల్లో 70 ఘటనలు.. సీసీటీవీలో నిక్షిప్తం
- ఆరుగురి నుంచి రూ.78.94 లక్షల నగదు స్వాధీనం..
- నాలుగేండ్లుగా ఆడిట్ హెచ్చరికలను పట్టించుకోని ట్రస్ట్..
- భద్రతా వ్యవస్థలో తీవ్ర లోపాలున్నాయని వెల్లడి..
- ట్రస్ట్ అగ్రనేతల బాధ్యతపై సిట్ మౌనం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం



అయోధ్య రామ మందిరంలో భక్తులు సమర్పించిన కానుకల చోరీ వ్యవహారంపై యూపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మధ్యంతర నివేదిక కీలక విషయాలను బయట పెట్టింది. హుండీల లెక్కింపు సమయంలో నగదు చోరీ జరిగినట్టు ప్రాథమికంగా నిర్ధారించిన సిట్... భద్రతా వ్యవస్థలో తీవ్రమైన లోపాలు, పర్యవేక్షణ వైఫల్యాలు, నాలుగేండ్లుగా ఆడిట్ హెచ్చరికలను నిర్లక్ష్యం చేసిన విషయాలను ప్రస్తావించింది. అయితే ఎంత డబ్బు చోరీ అయ్యింది? దీనికి తుది బాధ్యులెవరు? ట్రస్ట్ అగ్రస్థాయి నాయకుల పాత్ర ఏమిటి? వంటి కీలక ప్రశ్నలకు మాత్రం సమాధానం ఇవ్వలేదు. ఇప్పుడిది పలు అనుమానాలకు దారి తీస్తోంది.

**నేపథ్యం..:** జూన్‌లో రామమందిర కానుకల దుర్వినియోగం, నగదు చోరీపై మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ స్వతంత్ర

- మిగతా 2లో..

## ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

- 2027 మార్చికి 72 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు
- వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ నల్లచట్టమే
- పాస్ పుస్తకాలు, సర్వేరాళ్లపై ఫోటోల పిచ్చిని రాజముద్రతో తుడిచేశాం
- పురాణాల్ని దూషించి, పాకిస్తాన్‌ను సమర్థించిన రావణ్‌కు వైసీపీ ఆర్థిక సాయం
- బనగానపల్లె మీ భూమి మీహక్కు బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

బనగానపల్లె - సూర్య వాస్తవం




ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం ఉండేలా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. "గడచిన రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోంది. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి. లక్షల కుటుంబాలు వారి అరాచకానికి బలి అయ్యాయి. నచ్చని వారిని భయ పెట్టేందుకు వారి భూముల్ని గత పాలకులు 22ఏ కింద చేర్చారు. వివాదాలు సృష్టించి భూములు




## అనంతపురంలో హైటెన్షన్..

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఎం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి..

అనంతపురం- సూర్య వాస్తవం

జిల్లాలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకొంది. తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి సవాల్ విసిరారు. ఆరోపణలు నిరూపించలేకపోతే చెప్పుతో కొడతానంటూ వ్యాఖ్యలు చేశారు. మరో వైపు, తోపుదుర్తి

- మిగతా 2లో..




## పోక్సో కేసులో బండి భగీరథ్‌కు బెయిల్

శరతులతో మంజూరు చేసిన హైకోర్టు

హైదరాబాద్ - సూర్య వాస్తవం

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌కు ఊరట లభించింది. పోక్సో కేసులో అతడికి తెలంగాణ హైకోర్టు బెయి ల్ మంజూరు చేసింది. షరతు లతో కూడిన బెయిల్ ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. దర్యాప్తు నకు సహకరించాలని బండి భగీ రథ్‌ను ఆదేశించింది. హైదరా బాద్‌లోని పేట్‌బషీరాబాద్ పీఎస్‌లో అతడిపై పోక్సో కేసు నమోదైంది. మే 16న పోలీసులు అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు

- మిగతా 2లో..

### 11, 12 తేదీల్లో విజయవాడలో 3వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలు

విజయవాడ కల్చరల్ - సూర్య వాస్తవం

తెలుగు భాష, సాహిత్య వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో 3వ అంతర్జాతీయ తెలుగు రచయిత్రుల మహాసభలను ఈ నెల 11, 12 తేదీల్లో విజయవాడలోని కేబీఎన్ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు అవనిగడ్డ ఎమ్మెల్యే, మహాసభల గౌరవాధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ తెలిపారు.


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నా కల

- 2036 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించటమే లక్ష్యం
- గాంధీ స్ఫూర్తితో యంగ్ ఇండియా పేరుతో విశ్వవిద్యాలయం
- స్పోర్ట్స్ యూనివర్శిటీ లోగో ఆవిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ - సూర్య వాస్తవం



2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించటం నా కల. అందుకే హైదరాబాద్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో గచ్చిబౌలి స్పోర్ట్స్ డిస్ట్రిక్ట్‌తో పాటు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్శిటీ లోగోలు, నమూనాలను భారత ఒలింపిక్ ఒలింపిక్ సంఘం అధ్యక్ష?్నరాలు పిటి ఉషతో కలిసి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'గత 10 ఏండ్లుగా తెలంగాణకు క్రీడా విధానం లేదు. ఓ పాలసీ లేకుండా ప్రభుత్వం, అధికారులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోలేదు. అందుకే, మా ప్రభుత్వం వచ్చిన రెండేండ్లలో స్పోర్ట్స్ పాలసీ రూపొందించాం. 20 ఏండ్ల కిందటే ఆఫ్రో ఏసియా, ప్రపంచ మిలటరీ గేమ్స్‌కు ఆతిథ్యం అందించిన చరిత్ర హైదరాబాద్‌కు ఉంది. కానీ గత ప్రభుత్వ హయాంలో స్టేడియాలను పెండ్లిలకు, విందులకు ఇతర వేడుకలకు అద్దెకు ఇవ్వటం దురదృష్టకరం. స్వేచ్ఛ కోసం పోరాడేందుకు మహాత్మా గాంధీ యంగ్ ఇండియా పత్రికను నడిపారు. ఆ స్ఫూర్తితోనే క్రీడా విశ్వవిద్యాలయానికి యంగ్ ఇండియా పేరు పెట్టాం.

క్రీడల్లో రాణించేందుకు పాలసీలు, శిక్ష?ణ, అకాడమీలు,

- మిగతా 2లో..




## 20న పార్లమెంటుకు సీజేపీ యాత్ర

- కాక్రోచ్ జనతా పార్టీ నిర్ణయం 20వ రోజుకు ఆందోళన
- సీపీఐ(ఎం) సీనియర్ నేతలు సుభాషిణి అలీ, బృందా కరత్ మద్దతు
- శివసేన ఎంపీ గణపతి సావంత్ సంఘీభావం
- ఆందోళనకు మళ్లీ ఢిల్లీ పోలీసుల అడ్డంకులు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) పార్లమెంటుకు పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించింది.

- మిగతా 2లో..

# అనంతపురంలో హైటెన్షన్..

(మొదటిపేజీ తరువాయి)

ప్రకాష్‌రెడ్డి నివాసంలో ఈరోజు(గురువారం) వైసీపీ శ్రేణుల సమావేశం జరగనుంది. ఇదే సమయంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నివాసానికి ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు చేరుకోగా, పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు అక్కడికి తరలివస్తున్నారు. ఇరువర్గాలు పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవు తుండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘట నలు జరగకుండా పోలీసులు అప్రమత్త మయ్యారు. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. టీడీపీ శ్రేణులపై రాళ్ల దాడికి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇంట్లో మారణాయుధాలు ఉన్నాయనే సమాచారంతో పోలీసులు తనిఖీలు నిర్వహించగా తోపుదుర్తి ఇంట్లో రాళ్లను గుర్తించారు. ఈ సందర్భంగా పోలీసులతో ప్రకాష్‌రెడ్డి తండ్రి ఆత్మారామిరెడ్డి వాగ్వాదానికి దిగినట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం ఎంఎస్ రాజు, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నివాసాల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నా కల

(మొదటిపేజీ తరువాయి)

విశ్వవిద్యాలయం అవసరం. 2036 ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. అప్పుడు హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించటం నా కల. 2036 ఒలింపిక్స్‌లో పతకాలు సాధించగల అథ్లెట్లను తయారు చేసేందుకు తెలంగాణ చిత్తశుద్ధితో పని చేస్తోంది. క్రీడల్లో రాణించిన నిఖత్ జరీన్, ఇషా సింగ్, మహ్మద్ సిరాజ్, దీప్తి జీవాంజిలకు ప్రభుత్వ ఉద్యోగాలు అందించాం. క్రీడలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందించేందుకు సిద్దంగా ఉంది. 2028లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్శిటీని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మాట ఇస్తున్నాను' అని అన్నారు. క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత్‌లో, తెలంగాణలో బలమైన స్పోర్ట్స్ కల్చర్‌కు యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు అతిపెద్ద అడుగు అని భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పిటి ఉష అన్నారు. 'ఓ అథ్లెట్‌గా చెబుతున్నాను.. మనకు మంచి క్రీడా కారులతో పాటు మంచి కోచ్‌లు, స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ మెడిసిన్ ఎంతో అవసరం. ఫిజికల్ ఎడ్యుకేషన్, పారా స్పోర్ట్స్‌పై దృష్టి నిలుపుతున్న తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు. ఈ యూనివర్శిటీ నుంచి కోచ్‌లు, రిఫరీలు, అడ్మినిస్ట్రేటర్లు తయారు కావాలి. యంగ్ ఇండియా స్పోర్ట్స్ ఫెలోషిప్ ప్రవేశపెట్టడం అభినందనీయమని' పిటి ఉష తెలిపారు.

**నగదు ప్రోత్సాహకలు అందజేత**

అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన తెలంగాణ క్రీడాకా రులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. పారా అథ్లెట్, పారిస్ పారా లింపిక్స్ మెడలిస్ట్ దీప్తి జీవాంజికి రూ.50 లక్షలు, షూటర్ ఇషా సింగ్‌కు రూ.3.30 కోట్లు, పారా షూటర్ ధనుశ్ శ్రీకాంత్‌కు రూ.2.10 కోట్లు, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.60 లక్షలు, తనీశ్‌కు రూ.53 లక్షలు, సురభి భరద్వాజ్‌కు రూ.10 లక్ష?ల చెక్‌లు అందించారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ యూనివర్శిటీ లోగో ఆవిష్కరణ కార్య క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో క్రీడాశాఖ ముఖ్య కార్యదర్శి జయశ్ రంజన్ తో పలు కంపెనీలు ప్రతినిధులు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. పారా అథ్లెట్ల ప్రతి భాన్వేషణకు ఆదిత్య మెహతా ఫౌండేషన్‌తో ఎంవోయూ పత్రాలు మార్చుకున్నారు.

# 20న పార్లమెంటుకు సీజేపీ యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆందోళన నెల రోజులు పూర్తి చేసుకున్న తర్వాత జులై 20న ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా పాల్గొననున్నారు. మరోపక్క సీజేపీ చేపట్టిన ఆందోళన గురువారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. ఈ ఆందోళనకు సీపీఐ(ఎం) సీనియర్ నేతలు సుభాషిణి అలీ, బృందా కరత్ మద్దతు తెలిపారు. శివసేన ఎంపీ అరవింద్ గణపతి సావంత్ సంఘీభావం తెలిపారు. సోనమ్ వాంగ్ చుక్, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేతో శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే ఫోన్లో మాట్లాడి తమ మద్దతును ప్రకటించారు.

**సీజేపీ ఆందోళనకు పోలీసుల అడ్డంకులు**

సీజేపీ ఆందోళనకు ఢిల్లీ పోలీసులు మళ్లీ అడ్డంకులు సృష్టించారు. భారీ వర్షం కురవడంతో తలదాచుకునేందుకు సీజేపీ కార్యకర్తలు టార్పాలిన్లు తీసుకురాగా ఢిల్లీ పోలీసులు అనుమతించలేదు. దీంతో సీజేపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే మాట్లాడుతూ "రాత్రంతా వర్షం కురిసింది. నిరాహార దీక్షలో పాల్గొన్న విద్యార్థులను ఆ వర్షం నుంచి రక్షించడానికి మేం ఎంతో ప్రయత్నించాం. ఢిల్లీ పోలీసులు టార్పాలిన్లను లోపలికి తీసుకెళ్లకుండా మమ్మల్ని అడ్డుకున్నారు. మా పట్ల అమానవీయంగా వ్యవహరిస్తున్నారు" అని అన్నారు. పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్ష? 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ' "నేను బ్రతికి ఉండాలని కోరుకునేవారు, ఇంటి నుంచి సందేశాలు పంపడం ఆపి ఢిల్లీకి వచ్చి పాదయాత్రలో పాల్గొనండి. చట్టాలు చేసే చోట మన గొంతు వినిపించేలా చేద్దాం' అని అన్నారు. విద్యార్థుల సమస్యలను పార్లమెంట్ పట్టించుకోవాలనీ, బాధ్యతతో స్పందించాలని కోరారు. సీజేపీ ప్రతినిధి విజేత దహియా మాట్లాడుతూ ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా గురించి కేంద్రం పట్టించుకోవడం లేదని, తమ విన్నపాలను మరింత స్పష్టంగా తెలిపేందుకే పార్లమెంట్‌కు వెళ్దామనుకున్నట్టు చెప్పారు. ఢిల్లీలో భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ సీజేపీ ఆందోళన కొనసాగుతోంది. ఎస్ఎఫ్ఐతో సహా విద్యార్థి సంఘాలూ ఈ సమ్మెలో చురుకుగా పాల్గొంటున్నాయి. సోనమ్ వాంగ్‌చుక్, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తున్నప్పటికీ, డిమాండ్లను అంగీకరించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడంతో సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జులై 20న పాదయాత్రను శాంతియుతంగా నిర్వహిస్తామని సీజేపీ ప్రకటించింది.

# పోక్సో కేసులో బండి భగీరథ్‌కు బెయిల్

(మొదటిపేజీ తరువాయి)

తరలించారు. బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు వాయిదా వేసింది. పిటిషనర్ తరఫు న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ భగీరథ్ విద్యార్థి అని, 45 రోజులకుపైగా జైలులో ఉండటంతో జీవితంలో చాలా కోల్పోయాడన్నారు. పరస్పర అంగీకారంతో జరిగిన దానిపై కేసులు నమోదు చేయడం చెల్లదని.. ఇదే విషయాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టులు పలు తీర్పుల్లో వెల్లడించాయన్నారు. బెయిల్ మంజూరు చేస్తే కోర్టు విధించిన షరతులకు కట్టుబడి ఉంటారన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ.. మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే వాంగ్మూలాల సేకరణ మొదలైందన్నారు. దర్యాప్తు దాదాపు పూర్తికావచ్చిందని, గడువులోగా అభియోగ పత్రాన్ని దాఖలు చేస్తామన్నారు. ఈ దశలో బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి జస్టిస్ కె.సుజన తీర్పును నేటికి వాయిదా వేశారు. తాజాగా భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# మోడీ గో హోం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశమయ్యే ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్, విక్టోరియా ప్రీమియర్ జసింతా అలన్.. ఈ అంశా లను ప్రస్తావించాలని నిరసనకారులు కోరారు. మెల్‌బోర్న్‌లోని టార్నెట్ గురుద్వారా సాహిబ్ సిక్కు ఆలయ కార్యదర్శి ప్రీతమ్ సింగ్ మాట్లాడుతూ... "మోడీ పర్యటనల సమయంలో హిందూ జాతీయవాదుల దాడులు, రెచ్చగొట్టే చర్యలు పెరుగుతాయనే భయం మాలో ఉంటుంది. మెల్‌బోర్న్‌లోని సిక్కు సమాజం తీవ్ర ఆందోళనలో ఉంది. ఈ పర్యటనకు ముందే నగర ఉత్తర ప్రాంతంలోని ఓ ప్రార్థనా మందిరం వద్ద బెదిరింపు ఘటన జరిగింది" అని తెలిపారు. విక్టోరియా ప్రీమియర్ జసింతా అలన్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ మోడీని కలిసినప్పుడు కెనడాలో జరిగినట్టుగా ఆస్ట్రేలియాలోని సిక్కులను ఎప్పటికీ లక్ష్యంగా చేసుకోబోమని హామీ తీసుకోవాలని ప్రీతమ్ సింగ్ కోరారు. "బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తే భారత్‌లోనే కాదు, అమెరికాలోనే కాదు, మెల్‌బోర్న్‌లో కూడా లక్ష్యంగా మారతామేమో అన్న భయం నిజంగానే ఉంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారత్‌తో వాణిజ్య సంబంధాలకు తాము వ్యతిరేకం కాదనీ, అయితే మానవ హక్కుల విషయంలో జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని, తమకు భద్రత కావాలన్నదే ప్రధాన డిమాండ్ అని ఆయన స్పష్టం చేశారు. ఇక ఖలిస్తాన్‌కు మద్దతు ఇచ్చే కొందరు నిరసనకారులు మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదే నిరసనల్లో పాల్గొన్న 'అలయన్స్ అగైనెస్ట్ ఇస్లామోఫోబియా' సంస్థ చైర్మెన్ వసీమ్ రజ్వీ మాట్లాడుతూ.. భారత్‌లో ముస్లింలపై జరుగుతోన్న వివక్ష, మానవ హక్కుల ఉల్లంఘనలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే ఈ నిరసన చేపట్టామని చెప్పారు. తాను హైదరాబాద్‌కు చెందినవాడిననీ, ద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా నిలబడటానికే ఇక్కడికి వచ్చానని తెలిపారు. భారత్‌లో మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నది తమ ఆందోళనగా చెప్పారు. అలాగే అక్కడి ద్వేష రాజకీయాలు ఇప్పుడు ఆస్ట్రేలియా నేలకు కూడా తాకుతున్నాయని అన్నారు. మరోవైపు ఆస్ట్రేలియాలోని మితవాద గ్రూపులు మోడీ పర్యటనను తీవ్రంగా వ్యతిరేకించాయి. భారత్ నుంచి ఆస్ట్రేలియాకు వలసలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'గో హోం మోడీ' అంటూ బ్యానర్లు ప్రదర్శించారు. తీవ్ర మితవాద (ఫార్-రైట్) సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ హ్యూగో లెనన్ మోడీ బస చేసిన హోటల్ వద్దకు వెళ్లి 'మోడీ బయటకు వెళ్లిపో.. ఇక భారతీయ వలసలు వద్దు" అంటూ ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశాడు. పోలీసులు వెంటనే ఆయనను అదుపులోకి తీసుకున్నారు. లెనన్ పిలుపు మేరకు మోడీ సభ జరుగుతున్న మార్వెల్ స్టేడియం వరకు మరో నిరసన ర్యాలీ నిర్వహించేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. భారతీయుల వలసలను వ్యతిరేకిస్తూ, భారత్‌తో ఆస్ట్రేలియా ప్రభుత్వ సంబంధాలను నిరసిస్తూ ఈ ర్యాలీ చేపడుతున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు.

మెల్‌బోర్న్‌లోని సదర్న్ క్రాస్ స్టేషన్ వెలుపల కూడా నిరసనలు ఉద్రిక్తంగా మారాయి. జాతీయవాదిగా చెప్పుకునే మ్యాట్ ట్రెహే నేతృత్వంలోని నేషనల్ వర్కర్స్ అలయన్స్ సభ్యులు ఆస్ట్రేలియాలో వలసలను వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఘర్షణ వాతావరణం నెలకొంది. మోడీ సభ జరిగిన మార్వెల్ స్టేడియం సమీపంలో కూడా నిరసనకారులు గుమికూడారు. మోడీ బస చేసిన హోటల్ వద్దకు వెళ్లి నిరసన తెలిపిన హ్యూగో లెనన్ కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నాడు. ఆయనతో పాటు పలువురు ఆస్ట్రేలియా జాతీయ జెండాలు, భారతీయ వలసలకు వ్యతిరేకంగా నినాదాలు ఉన్న బ్యానర్లతో స్టేడి యం ప్రవేశ ద్వారానికి ఎదురుగా నిరసన తెలిపారు. ఈ నిరసనల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా ఆస్ట్రేలియా పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని పర్యవేక్షించారు.

# చిక్కని దొంగలు

(మొదటిపేజీ తరువాయి)

విచారణ కోరింది. జూన్ 17న యూపీ హోం శాఖ సిట్‌ను ఏర్పాటు చేసింది. కేవలం ఆరు రోజుల విచారణ అనంతరం జూన్ 23న తొమ్మిది పేజీల మధ్యంతర నివేదికను సమర్పించింది. ఇందులో సిట్ ఆరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సిఫారసు చేసింది. అయితే అప్పటి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి, వీహెచ్‌పీ నేత చంపత్ రాయ్ పేరును మాత్రం నివేదికలో ప్రస్తావించలేదు. ట్రస్ట్ సీనియర్ సభ్యుడు అనిల్ మిశ్రా, లెక్కింపు బాధ్యతలు చూసిన అధికారుల పర్యవేక్షణ వైఫల్యాలను ప్రస్తా వించినప్పటికీ.. ట్రస్ట్ అగ్రస్థాయి నిర్ణయాధికారులు, నేతల బాధ్యతపై స్పష్టమైన అభిప్రాయం వెల్లడించలేదు.

**నిర్వహణలో లోపాలు:** వేర్వేరు హుండీల్లో వచ్చిన నగదును విడిగా లెక్కించకుండా ముందుగానే కలిపేయడం అత్యంత తీవ్రమైన లోపంగా సిట్ పేర్కొంది. దీని వల్ల ఏ హుండీలో ఎంత మొత్తం వచ్చిందో తర్వాత గుర్తించడం అసాధ్యమైందని వివరించింది. ఇది పారదర్శకత, జవాబుదారీతనాన్ని దెబ్బతీసిందని నివేదిక పేర్కొంది. బంగారం, వెండి నిర్వహణలోనూ నిర్లక్ష్యం జరిగిందని వెల్లడించింది. విలువైన వస్తువులను తూకం వేయడం, ఫొటోలు తీయడం, రికార్డులు నమోదు చేయడం, సీల్ చేయడం వంటి ప్రక్రియలను అనేక సందర్భాల్లో పాటించలేదని సిట్ తెలిపింది. కొంతమంది భక్తులకు రసీదులు కూడా ఇవ్వలేదని ఫిర్యాదులు వచ్చినప్పటికీ.. లాకర్లలో తనిఖీ చేసిన 11 విలువైన వస్తువులు ఉన్నట్టు గుర్తించింది.

**సీసీటీవీలో బయటపడిన చోరీలు**

ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 వరకు ఉన్న సీసీటీవీ ఫుటేజీని పరిశీలించిన సిట్‌కు చోరీల ఘటనలు బయట పడ్డాయి. సుమారు 70 సందర్భాల్లో సిబ్బంది నగదును బట్టల్లో, జేబుల్లో, చెప్పుల్లో దాచుకుని బయటకు తీసుకెళ్లి నట్టు దర్యాప్తు బృందం గుర్తించింది. అయితే సీసీటీవీ రికార్డులు పరిమిత కాలం మాత్రమే స్టోరేజీ ఉండటంతో అంతకుముందు జరిగిన ఘటనలను పరిశీలించే అవకాశం లేకపోయిందని పేర్కొంది. దీంతో చోరీలు ఇంకా ముందే ప్రారంభమై ఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేసింది.

**చోరీలకు కారణమైన భద్రతా వైఫల్యాలు**

దర్యాప్తు బృందం చోరీలకు కారణమైన పలు భద్రతా వైఫల్యాలను గుర్తించింది. సిట్ తాను గుర్తించిన ప్రధాన లోపాలను నివేదికలో పొందుపర్చింది. లోపలికి వెళ్లే ముందు, బయటకు వచ్చే సమయంలో తనిఖీలు లేవు. ప్రత్యేక యూనిఫాం అమలు కాలేదు. మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత వస్తువులు లోపలికి తీసుకెళ్లారు. నగదు కట్టలు సిబ్బందికి అందుబాటులోనే ఉంచారు. సీసీటీవీలు ఉన్నా ప్రత్యక్ష పర్యవేక్షణ జరగలేదు. ఈ లోపాల వల్లే చోరీలు సులభమ య్యాయని నివేదిక స్పష్టం చేసింది.

**నిబంధనల్లో మార్పులపై అనుమానాలు**

2024 సెప్టెంబర్‌లో ఎస్‌బీఐతో కుదిరిన ఒప్పందం ప్రకారం ప్రతి వ్యక్తిని తప్పనిసరిగా తనిఖీ చేయాలి. అయితే 2025 ఫిబ్రవరిలో ట్రస్ట్ సవరించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్ఓపీ)లో ఈ నిబంధనను తొలగించింది. 'యాదృచ్ఛిక తనిఖీలు' (ర్యాండమ్ సెర్చెస్) అనే విధానాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ మార్పు ఎందుకు చేశారు? ఎవరు నిర్ణయం తీసుకున్నారు? అనే అంశాలపై లోతైన దర్యాప్తు అవసరమని సిట్ పేర్కొన్న ప్పటికీ.. ఎలాంటి నిర్ధారణా ఇవ్వలేదు.

**రూ.78.94 లక్షల స్వాధీనం**

సిట్ ఏర్పాటుకు ముందే ట్రస్ట్ చర్యలు ప్రారంభించింది. ఆరుగురు వ్యక్తుల వద్ద నుంచి రూ.78.94 లక్షల నగదు స్వాధీనం చేసుకుంది. విదేశీ కరెన్సీ, నగలు కూడా లభించాయి. జూన్ 4న లెక్కింపు గదికి అనుబంధం గా ఉన్న మరుగుదొడ్డిలో రూ.2.25 లక్షల నగదు దొరికింది. ఇది చోరీ వ్యవస్థీకృతంగా జరిగిందనే అను మానాన్ని బలపరుస్తుందని సిట్ నివేదిక పేర్కొంది. ఇక 2022-23 నుంచి 2025-26 వరకు జరిగిన అంతర్గత ఆడిట్లు పదేపదే పలు సూచనలు చేశాయి. అయితే ట్రస్ట్ అధికారులు మాత్రం ఈ సూచనలను పట్టించు కోలేదని సిట్ స్పష్టంగా పేర్కొంది.

**ఇంకా సమాధానం లేని ప్రశ్నలు**

సిట్ మధ్యంతర నివేదిక అనేక కీలక ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. మొత్తం ఎంత డబ్బు చోరీ అయింది? నాలుగేండ్లుగా ఆడిట్ హెచ్చరికలను ఎందుకు పట్టించుకోలేదు? తప్పనిసరి తనిఖీల నిబంధనను ఎందుకు మార్చారు? బంగారం, వెండి విలువను స్వతంత్ర సంస్థతో అంచనా వేయించారా? రసీదులు రాలేదని ఫిర్యాదు చేసిన భక్తుల సమస్యలను ఎలా పరిష్కరించారు? ట్రస్ట్ అగ్రస్థాయి నిర్ణయాధికారుల బాధ్యత ఏమిటి? అనే ప్రశ్నలు, అనుమానాలు ఇంకా నివృత్తి కావాల్సి ఉంది. అయితే ఈ వ్యవహారం కొందరు ఉద్యోగులకే పరిమితమా? లేక దీర్ఘకాలంగా కొనసాగిన సంస్థాగత వైఫల్యమా? అనే అత్యంత కీలక ప్రశ్నకు ఇంకా సమాధానం దొరకలేదు. తుది నివేదిక వెలువడితేనే చోరీలు, బాధ్యుల పాత్ర, ట్రస్ట్ అగ్రస్థాయి జవాబుదారీతనంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**అమలు కాని నిబంధనలు**

నగదు, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులను భక్తులు... ఆలయంలోని హుండీల్లో వేయడం, ట్రస్ట్ ఏర్పాటు చేసిన కౌంటర్లలో నేరుగా ఇవ్వడం, గర్భగుడి వద్ద రామలల్లా పాదాల వద్ద సమర్పించడం అనే మూడు మార్గాల ద్వారా సమర్పిస్తారు. ఈ కానుకలను ప్రత్యేక లెక్కింపు గదికి తీసుకెళ్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సిబ్బంది సమక్షంలో లెక్కించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం.. ప్రతి హుండీని విడివిడిగా తెరవాలి. ప్రతి హుండీకి ప్రత్యేక లెక్కలు నమోదు చేయాలి. సిబ్బందిని లోపలికి వెళ్లే ముందు, బయటకు వచ్చే సమయంలో తనిఖీ చేయాలి. జేబులు లేని ప్రత్యేక దుస్తులు ధరించాలి. మొబైల్ ఫోన్లు అనుమతించకూడదు. మొత్తం ప్రక్రియ సీసీటీవీ పర్యవేక్షణలో జరగాలి. అయితే ఈ నిబంధనల్లో చాలా వరకు అమలు కాలేదని సిట్ తేల్చింది.

# ప్రజల ఆస్తిపై ప్రజలకే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

లాక్కునేందుకు ప్రయత్నాలు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు పేరిట ఓ నల్ల చట్టాన్ని తెచ్చారు. ప్రజల ఆస్తుల్ని కాజేసేలా భయాందోళనలు సృష్టించారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తేవటమే సమస్యను మరింత జఠిలం చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ నల్ల చట్టాన్ని రద్దు చేశాం. భూ వివాదాల పరిష్కారానికి ధృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. గత పాలకులు ప్రజల భూమి పత్రాలపైన, సర్వే రాళ్లపైనా ఫోటోలు ముద్రించుకున్నారు. ఆ ఫోటోల పిచ్చిని తుడిచేసేందుకు రాజ ముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు జారీ చేస్తున్నాం. కట్టుదిట్టమైన భద్రతా ఫీచర్లను పెట్టి తప్పులు లేకుండా రైతులు, భూ యజమానులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నాం. ఇదో ఉద్యమంగా, పవిత్రమైన కార్యక్రమంగా చేపట్టి భూ యజమానులకు హక్కులు కల్పిస్తున్నాం. 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70.,605 పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేస్తాం. ఏపీని ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రజా ప్రభుత్వ లక్ష్యం. విలేజ్ ఇనామ్ భూములను కూడా 22ఏలో పెట్టేశారు. వీటిని 1971 గ్రామాల్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ పూర్తి చేశాం. ఆటో మ్యూటేషన్ ద్వారా వారసత్వ ఆస్తుల్ని సంబంధిత వ్యక్తులకు చెందేలా చేస్తున్నాం. తిరుపతి జిల్లా శెట్టిపల్లి, గుంటూరులోని వట్టి చెరుకూరు, చిత్తూరు జిల్లా కంగుందిలో చాలా ఏళ్లుగా ఉన్న భూ వివాదాలను పరిష్కరించాం.డోన్ నియోజకవర్గంలో ఉన్న 2074 ఎకరాల వక్ఫ భూముల్ని కూడా 22ఏలో గత పాలకులు పెట్టారు. ఆ భూముల్ని 22ఏ జాబితా నుంచి తొలగించి రైతుల సమస్యల్ని పరిష్కరించాం." అని సీఎం అన్నారు. వారు రాసింది రక్త చరిత్ర- మాది అభివృద్ధి సంకల్పం' 'రాష్ట్రవ్యాప్తంగా భూసమస్యల్ని పరిష్కరించటంతో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి పనిచేస్తున్నాం. రాయలసీమ ముఖ చిత్రాన్ని మారుస్తున్నాం. కడప స్టీల్ ప్లాంట్, హీరో మోటార్స్, అమ్కా డిఫెన్సు ఫైటర్ జెట్ ప్లాంట్ ఏర్పాటు అవుతోంది. డిఫెన్సు, ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, ఆటో మొబైల్ తదితర రంగాల్లో ప్రాజెక్టులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలతో రాయలసీమ రతనాల సీమగా మారు తుంది. రాయలసీమలో తయారైన ఎన్ ఫీల్డ్ బుల్లెట్ లు దేశమంతా తిరుగుతాయి. రూ.40 వేల కోట్లు ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమ హార్టీ కల్చర్ హబ్ గా మారుతుంది.నగరాలు, పట్టణాల కంటే కడప జిల్లా లింగాల వంటి ప్రాంతాల్లోనే తలసరి ఆదాయం ఎక్కువ ఉంది. నంద్యాలలోనూ హార్టికల్చర్ అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సీజన్ లో 22 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే జలధార కార్యక్రమాన్ని కూడా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించాం. నంద్యాల జిల్లాలో 18 కిలోమీటర్ల ఫీడర్ ఛానల్, చెక్ డ్యామ్ లు నిర్మించిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు. వర్షపు నీటిని భూగర్భజలాలుగా మార్చుకుంటే నీటి భద్రత సాధ్యం అవుతుంది. రాయలసీమలో వారు రక్త చరిత్ర రాస్తే మేం అభివృద్ధి సంకల్పం చేస్తున్నాం. ప్రజలకు సంక్షేమం, అభి వృద్ధి, సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రజా ప్రభుత్వం నిరంతరం పని చేస్తోంది. ప్రజలకు అందిస్తున్న పథకాలు, కార్యక్ర మాలు, సేవలపై ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసు కుని దానికి అనుగుణంగా పనితీరు మెరుగు పర్చు కుంటున్నాం. ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిం చటమే ప్రభుత్వ లక్ష్యం. బాగా పనిచేసిన అధికారులను అభినందిస్తున్నాను. నంద్యాలలో వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి వైసీపీకి చెందిన వాడే అని తెలిసి తోక ముడిచారు. ఓట్ల కోసం తండ్రికి పూజలు చేస్తున్నాడు. బ్రతికి ఉన్న తల్లికి మాత్రం ఆస్తి ఇవ్వకుండా క్షోభ పెడుతున్నాడు. ఇలాంటి వ్యక్తులు మన సమాజానికి అవసరమా. తల్లికి గౌరవం ఇవ్వని వ్యక్తులు మనకు ఎందుకు?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. అనంతరం బహిరంగ సభా వేదిక సమీపంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. వెదురుతో తయారు చేసిన ఆభరణాలను సీఎం ఆసక్తిగా పరిశీలించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను స్వయం బ్రాండ్ పేరిట మార్కెటింగ్ చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ బైరెడ్డి శబరి, జిల్లా ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

## సంపాదకీయం

### వయనాడ్‌కు ఈ పరిస్థితి ఎందుకు .?



**కే**రళలో ప్రకృతి ప్రకోపానికి శవాల దిబ్బగా మారిన ప్రాంతాల్లో.. అన్వేషణ, సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగు తున్నాయి. బురద, శిథిలాల నుంచి భారీగా మృతదేహాలు బయటపడు తున్నాయి.: వయనాడ్ పశ్చిమ కనుమల అత్యంత సున్నితమైన పర్యావరణ వ్యవస్థలో ఉంది. ఇక్కడి శిలలు ప్రీకాంబ్రియన్ యుగం నాటి గ్నైస్, స్కిస్ట్ రకానికి చెందినవి, ఇవి చాలా పెళుసుగా ఉంటాయి. ఈ శిలలలో సహజ పగుళ్లు ఉంటాయి, ఇవి వర్షపు నీరు పడ్డ తర్వాత బలహీనమవుతాయి. 2024 కొండచరియ విపత్తుకు ముందు 48 గంటల్లో, 572.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది, ఇది ఐఎండి అంచనా కంటే 200 శాతం ఎక్కువ. వయనాడ్‌లోని వైతిరి తాలూకాను పశ్చిమ కనుమల పర్యావరణవేత్తల ప్యానెల్ పర్యావరణ సున్నిత జోన్-1గా ప్రకటించి నప్పటికీ, అభివృద్ధి పనులు ఆగకుండా కొనసాగాయి. హెచ్చరికలను పట్టించుకోలేదు: 2011లో, మాధవ్ గాడ్గిల్ కమిటీ పశ్చిమ కనుమలలోని సున్నితమైన ప్రాంతాల్లో భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, మైనింగ్‌పై తాత్కాలిక నిషేధాన్ని సిఫార్సు చేసింది. కేరళ ప్రభుత్వం ఆ నివేదికను పక్కన పెట్టింది. 2024 కొండచరియ విపత్తుకు 16 గంటల ముందు హ్యూమ్ సెంటర్ ఫర్ ఎకాలజీ ఒక హెచ్చరిక జారీ చేసింది, కానీ అది అధికారిక వ్యవస్థలో భాగం కానందున జిల్లా యంత్రాంగం దానిని విస్మరించింది. కేంద్ర ప్రభుత్వం కూడా జూలై 23, 24, 25, 26 తేదీలలో భారీ వర్షాలు, కొండచరియ విపత్తుల గురించి హెచ్చరికలు జారీ చేసింది, కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని సీరియస్‌గా తీసుకోలేదు. అభివృద్ధి పరుగులో పర్యావరణ నిర్లక్ష్యం: గత కొన్నేళ్లుగా వయనాడ్‌లో రిసార్ట్‌లు, రోడ్లు, పర్యాటక సౌకర్యాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. చెట్ల స్థానంలో కాంక్రీట్ కట్టడాలు వచ్చాయి. వర్షపు నీటి తీసుకునే భూమి తగ్గిపోయింది, అస్థిరమైన వాలులపై ఒత్తిడి పెరిగింది. సెప్టెంబర్ 2025 నాటి నివేదిక ప్రకారం, "వయనాడ్ కొండచరియ విపత్తు ప్రకృతి చర్య కాదు, అది మానవుల నిర్లక్ష్యం, ప్రభుత్వ వైఫల్యం ప్రత్యక్ష ఫలితం." అని తేలింది. శిథిలాల కింద ప్రాణాలతో ఉన్నవారికోసం..రెస్క్యూ బృందాలు గాలిస్తున్నాయి. మరోవైపు ఈ జల ప్రళయానికి.. మానవుడి అత్యాశ, ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమంటున్నారు..పర్యావరణ వేత్తలు. కేరళలో విరిగిపడుతున్న కొండచరియలు.. ఊళ్లకు ఊళ్లనే నాశనం చేశాయి. వాయనాడ్‌లో ఇటీవల సంభవించిన ఘటనలో 295 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా..అనేక మంది ఆ శిథిలాల కిందే చిక్కుకుపోయారు. కనీవినీ ఎరుగని ఈ విపత్తుకు సంబంధించిన ఉపగ్రహ చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ విడుదల చేసింది. అక్కడ సంభవించిన విలయాన్ని 3డీ రూపంలో చూపించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 86వేల చదరపు మీటర్ల భూభాగం జారిపడిపోయినట్లు ఇస్రో అంచనా వేసింది. సముద్రమట్టానికి 1,550 మీటర్ల ఎత్తులో ఈ కొండచరియలు విరిగిపడిన ప్రదేశాన్ని గుర్తించింది. వాయనాడ్‌లో చోటుచేసుకున్న భారీ వినాశనాన్ని అంచనా వేసేందుకు..కార్టోశాట్-3 శాటిలైట్‌తో పాటు ఆ ప్రాంతంలో అంతరిక్షం నుంచి తీసిన 3డీ చిత్రాలను ఇస్రో విశ్లేషించింది. గతంలోనూ అదే ప్రాంతంలో కొండచరియలు విరిగిపడిన విషయాన్ని ఈ చిత్రాల్లో వివరించింది. కేరళలో గత రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలకు వాయనాడ్ ప్రాంతం మొత్తం తడిగా మారిపోయిందని నిపుణులు చెబుతున్నారు.వాయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన విపత్తు ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి గ్రామాలను నేలమట్టం చేసిన ఘటనలో..మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటంతో మండక్కై, చూరాల్‌మల ప్రాంతాలు నామరూపాల్లేకుండా ధ్వంసమైపోయాయి. ముండక్కైలో 150 వరకు ఇళ్లు ఉండగా.. వాటిల్లో 65 పూర్తిస్థాయిలో నేలమట్టమయ్యాయి. శిథిలాలను తొలగిస్తే గానీ లోపల ఎంత మంది ఉన్నారనేది తెలియదని సహాయక బృందాలు చెబుతున్నాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. యుద్ధప్రాతిపదికన రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన భారత సైన్యం దాదాపు వెయ్యిమందికిపైగా స్థానికులను సురక్షితంగా కాపాడింది. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల నుంచి ప్రజలను రక్షించేందుకు సహాయక బృందాలు తాత్కాలిక వంతెనలను నిర్మించారు. రోడ్డు మార్గాలు ధ్వంసమై రాకపోకలకు వీలులేని ప్రాంతాల నుంచి వీటి ద్వారా ప్రజలను తరలిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఉపయోగించిన వీటిని.. బెయిలీ వంతెనలంటారు.వాయనాడ్‌లోని బాధిత ప్రాంతాల్లో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పర్యటించారు. కొండచరియలు విరిగిపడ్డ చురాల్‌మాల ప్రాంతాన్ని పరిశీలించారు. సహాయక చర్యలపై ఆరాతీశారు. రాహుల్‌తో పాటు పలువురు కాంగ్రెస్ ఎంపీ , నేతలు కూడా కొండచరియలు విరిగిపడ్డ ప్రాంతాన్ని పరిశీలించారు. బాధితులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా కేరళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు రాహుల్‌గాంధీ. కేంద్రం కూడా కేరళకు అండగా ఉండాలన్నారు. సహాయక శిబిరాల్లో ఉన్న వరదబాధితులను కూడా కలిశారు..రాహుల్ , ప్రియాంక. అటు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా వయనాడ్ వెళ్లి విపత్తు పరిస్థితిపై సమీక్షించారు.మరోవైపు మానవ చర్యల వల్లే కేరళలో తరచూ ఇలాంటి ప్రకృతి విపత్తులు జరుగుతున్నాయంటున్నారు..పర్యావరణ వేత్తలు. కేరళకు పశ్చిమాన అరేబియా సముద్రంతో పాటు తూర్పున విస్తారమైన పశ్చిమ కనుమలు.. విస్తరించి ఉన్నాయి. వీటిని ఆస్వాదించేందుకు పర్యాటకులు భారీగా తరలివస్తుంటారు. దాంతో ఎకో టూరిజం పేరుతో హోటళ్లు, రిసార్టుల నిర్మాణం భారీగా జరుగుతోంది. ఇందుకోసం అడవులను కూడా విచ్చలవిడిగా నరికేస్తున్నారు. పర్యావరణపరంగా అత్యంత సున్నిత ప్రాంతమైన పశ్చిమ కనుమలు ఈ పరిణామాలతో తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. 2017, 2018, 2019ల్లో వరుసగా తుఫాన్లు, వరదలు కేరళను ముంచెత్తాయి. ఇప్పుడు వాయనాడ్ విధ్వంసం..కోలుకోలేని దెబ్బతీసింది.కేరళలోని వాయనాడ్, ఇడుక్కి జిల్లాల్లో కొండ ప్రాంతాలపై ఇటీవల నిర్మాణాలు విపరీతంగా పెరిగిపోవడమే పెను సమస్యగా పరిణమించింది. వేసవిలో తీవ్రమైన ఎండలు, వర్షాకాలంలో మితిమీరిన వానలు పరిపాటిగా మారాయి. దాంతో కొండచరియలు విరిగిపడే ముప్పు నానాటికీ పెరుగుతోంది. బాగా ఎండిన నేలల్లో వాననీరు తక్కువగా ఇంకుతుంది. కొండల పైభాగంలో రాతి శిఖరాలను ఆవరించి ఉండే మట్టి పొరలు వదులుగా ఉంటాయి. భారీ వర్షాలకు తడిసి, వరద ఉధృతికి కొట్టుకుపోతాయి. తాజా విలయమే ఇందుకు ఉదాహరణ. గత ఏడేళ్లలో దేశవ్యాప్తంగా అత్యంత ఎక్కువ సంఖ్యలో కొండచరియలు విరిగిపడ్డ ఘటనలు నమోదైంది కేరళలోనే. దేశవ్యాప్తంగా 3 వేల 782 ఘటనలు జరిగితే..వాటిలో కేరళలోనే 2 వేల 239 ఘటనలు జరిగాయి. పర్యావరణ విధ్వంసంపై కేరళ ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే..వయనాడ్ ఘటనలు నిత్యకృత్యంగా మారుతాయని హెచ్చరిస్తున్నారు..పర్యావరణ వేత్తలు.

# వైసీపీలో రావణ మంటలు



**తిరుపతి, గుంటూరు - సూర్య వాస్తవం:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విభేదాల పర్వం తారాస్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఆ పార్టీలో ఆలోచించి నాయకులు వర్సెస్ దూకుడు కలిగిన నాయకులు అన్నట్టు పరిస్థితి మారింది. ఏపీలో జోసెఫ్ రావణ్ అరెస్ట్ ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఆయనకు వైసిపి మద్దతుగా నిలిచింది. న్యాయ పోరాటానికి సహాయం అందించింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు అయితే చేస్తే తప్పు ఏంటి అని ప్రశ్నించారు. మేము ఉన్నది అందుకే కదా అన్నట్టు మాట్లాడారు.. అయితే తాజాగా మాజీ మంత్రి, సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందుకు విరుద్ధంగా ప్రకటన చేశారు. జోసెఫ్ రావణ్ కు తమ పార్టీతో అసలు సంబంధం లేదని తేల్చేశారు. అంతర్గతంగా వైసీపీలో పార్టీకి డ్యామేజ్ జరుగుతుందన్న కోణంలోనే పెద్దిరెడ్డి ప్రకటన అని తెలుస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు కూటమి ప్రభుత్వంపై యూట్యూబ్ వేదికగా నిత్య విమర్శలు చేస్తూ వస్తున్నారు జోసెఫ్ రావణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లైన్లో పనిచేస్తున్నట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. తాజాగా ఆయన అరెస్టుతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించిన తీరుతో కూడా ఈ అనుమానాలు బలపడ్డాయి. హిందూ దేవుళ్ళతో పాటు దేవతలపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. అవి తీవ్ర ప్రతికూలత చూపాయి. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. రావణ్ అనే వ్యక్తి తమ పార్టీకి చెందిన వాడు కాదని.. తాము అతడిని ఎక్కడినుంచో తీసుకువచ్చి.. కూటమి ప్రభుత్వంపై మాట్లాడించలేదని డిఫెన్స్ మోడ్ లోకి వెళ్లారు. సదరు వ్యక్తి కేవలం పవన్ కళ్యాణ్ ను.. ఆయన విధానాలను మాత్రమే ప్రశ్నించాడని.. దానికి తమకు ముడి పెట్టడం సరికాదని చెప్పుకొచ్చారు. అయితే నిన్నటి వరకు తమ అనుకూల సోషల్ మీడియా నెట్వర్క్ లో.. రావణ్ వీడియోలను విపరీతంగా షేర్ చేస్తూ.. ఓ రేంజ్ లో ఓనర్ షిప్ తీసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు ఒక్కసారిగా ప్లేట్ ఫిరాయించడంతో అసలు సీన్ అర్థం అవుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూటర్న్ తీసుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఆయన పాత వీడియోలు వెలుగులోకి వచ్చాయి. రావణ్ గతంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పై అత్యంత ఘోరమైన, వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఏకంగా దేశ సార్వభౌమత్వాన్ని, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడిన వీడియోలు వైరల్ అయ్యాయి. అటువంటి వ్యక్తిని నెత్తిన పెట్టుకుంటే బిజెపికి కోపం వస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భయపడుతోంది. అందుకే దానిని వదిలించుకునే పనిలో పడింది. జోసెఫ్ రావణ్ కు మద్దతు తెలిపితే తప్పు ఏంటి అని అంబటి రాంబాబు ప్రశ్నించగా.. ఇప్పుడు అసలు తమకు ఆయనతో సంబంధం లేదని తేల్చేశారు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.. దీనిపై పార్టీలో చర్చ నడుస్తోంది.

దూకుడు గల నేతలను నియంత్రించకపోతే పార్టీకి నష్టమన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. మరి జగన్ మోహన్ రెడ్డి ఎలా స్పందిస్తారో చూడాలి. మరోవైపు తాజాగా జోసెఫ్ రావణ్ కు చెందిన సెల్ఫోన్లో అశ్లీల వీడియోలు వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఈనెల ఒకటి నాయన అరెస్ట్ అయ్యారు. ఆ సమయంలో ఫోన్ చేస్తాను విశ్లేషించిన పోలీసులు అందులో కీలక సమాచారం ఉన్నట్లు తెలుసుకున్నారు. అయితే అప్పటికే రావని తెలివిగా తన ఫోన్లోని వీడియోలను డిలీట్ చేసినట్లు తెలుస్తోంది. అలా డిలీట్ చేసిన డేటా కోసం ఫోన్ ను ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించారు. ఆ ల్యాబ్ నుంచి వచ్చిన నివేదిక షాకింగ్ అనిపిస్తోంది. అమాయక యువతులను టార్గెట్ గా చేసుకుని వారితో అసభ్యకరంగా ప్రవర్తించడం.. ఏకాంతంగా ఉన్న సమయంలో ఫోటోలు, వీడియోలు తీసి బ్లాక్మెయిల్ చేసినట్లు సమాచారం. ఈ కేసులో ఇప్పుడు మరో కోణం దొరికింది పోలీసులకు. రావణ్ బారిన పడిన బాధితులు ఎంతమంది ఉన్నారన్న కోణంలో అధికారులు దర్యాప్తు చేశారు. డేటా ఆధారంగా పదిమంది బాధితులను గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో మరింత కఠినమైన కేసులు జోసెఫ్ రావణ్ పై మోపే అవకాశం ఉంది.ఇప్పటికే కఠినమైన చట్టం కింద కేసు నమోదు చేశారు. మావోయిస్టు భావజాలాన్ని వ్యాప్తి చేసేలా, సాయుధ తిరుగుబాటును ప్రోత్సహించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదుతో రావణ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. దేశ సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతకు భంగం కలిగిస్తూ దేశద్రోహానికి పాల్పడ్డారంటూ పలు సెక్షన్ల కింద, చట్ట విరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం ( ఉపా ) సెక్షన్ల కింద అభియోగాలు మోస్తారు. కోర్టులో హాజరు పరచగా ఈనెల 18 వరకు రిమాండ్ విధించారు. అయితే ఇప్పుడు కొత్తగా అమాయక యువతులను టార్గెట్ చేసి.. అశ్లీలంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై అదనపు సెక్షన్లు నమోదు చేసే ఛాన్స్ కనిపిస్తోంది.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో

# లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్
- ఈసీఐ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా అన్ని లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అధ్యక్షతన, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ సమక్షంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు మదనపల్లె కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, ఆర్డీఓలు ఎ. శ్రీనివాస్, నారాయణ రెడ్డి, ఎస్‌డీసీ మాధవ కృష్ణారెడ్డి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ అమలు, క్షేత్రస్థాయి పురోగతి, ఇంటింటి సర్వే, ఫారాల పంపిణీ, నమోదు, పరిశీలన తదితర అంశాలపై జిల్లా వారీగా సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయడంతో పాటు ఎలాంటి లోపాలకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 12,32,439 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటివరకు 12,30,990 మంది ఓటర్లకు ఫారాలు పంపిణీ చేసి 99.88 శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు వరకు 72.88శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్త యిందని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకోని ఇప్పటి వరకు బియల్ ఓలకు ఇవ్వని వారు వెంటనే మీ బియల్‌ఓలకు ఇచ్చి డిజిటలైజేషన్ చేయించుకోవాలనిజిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో ఖచ్చి తత్వం, పారదర్శకత ఉండేలా ఫారాల పంపిణీ, మ్యాపింగ్, డిజిటలైజేషన్, ఫారాల స్వీకరణ, పరిశీలన తదితర అన్ని ప్రక్రియలను నిబంధనల ప్రకారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటరు నమోదు, వలస వెళ్లిన ఓటర్ల వివరాల నమోదు, ఫారాల స్వీకరణ, ఆన్‌లైన్ అప్‌లోడ్ తదితర ప్రక్రియలను భారత ఎన్నికల సంఘం జారీ చేసిన తాజా మార్గదర్శకాల మేరకు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు ఉదయం నిర్దేశిత సమయానికి పురోగతి నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. జిల్లా పనితీరు రాష్ట్ర స్థాయిలో మెరుగ్గా ఉండేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయి సమీక్షల్లో జిల్లా వెనుకబడకుండా ప్రతి అంశంపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, బూత్ స్థాయి అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, ప్రత్యేక అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.



ప్రతి అధికారి ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. బీఎల్‌ఓల మ్యాపింగ్, అటాచ్‌మెంట్, సిబ్బంది కేటాయింపు వంటి అంశాలను వెంటనే పూర్తి చేసి ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ఎన్నికల సంబంధిత అన్ని పనులను పూర్తి చేసి, జిల్లాను రాష్ట్రంలో ఉత్తమ పనితీరు కనబరిచే జిల్లాల్లో నిలిపేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కింద 20,29,807 ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ

**- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**



**అనంతపురం ప్రతినిధి - సూర్య వాస్తవం :** ఎస్ఐఆర్ - 2026 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 20,29,807 ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 15వ తేదీ నుంచి బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 2,226 మంది బిఎల్ఓలు ఉండగా, అందులో అందరు బిఎల్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 20,38,523 ఓటర్లు ఉన్నారని, అందులో గురువారం సాయంత్రం 6 గంటల వరకు 20,29,807 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 99.57 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని తెలిపారు. అందులో గురువారం సాయంత్రం 6 గంటల వరకు 15,00,435 ఎన్యుమరేషన్ ఫారా లను తిరిగి తీసుకుని (73.60 శాతం) అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 65,788 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకుని అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా 15.06.2026 నుండి 14.07.2026 వరకు బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు చేసి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు జరుగుతుంది మరియు అందులో ఒక పూరించిన ఎన్యుమరేషన్ ఫారం తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిఎల్ఏలు, రాజకీయ పార్టీలు సహకారాన్ని అందించాలన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్



**గార్లదిన్నె- సూర్య వాస్తవం :** గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామంలో గురువారం ఓటర్ల సవరణ జాబితా (ఎస్ఐఆర్)ను పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్. ఈ సందర్భంగా కల్లూరు 13 16 17 బూతులతో పాటు కనుంపల్లి గ్రామంలోని 23 24 బూతులలోని ఓటర్ల సవరణ జాబితా నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహించాలని జూలై 14 లోపు పూర్తి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఓటర్లు సతమతం కావలసిన అవసరం లేదని ఓటరు యొక్క 2002 ఓట్ల జాబితా నమూనా ప్రకారం, ఓటర్ల నుంచి రెండు పాస్ ఫోటోలు, ఆధార్ జిరాక్స్ కాఫీ తీసుకొని బిఎల్ఓ ఫారంను పూర్తి చేయాల న్నారు. బిఎల్ఓకు బిఎల్ఎలు, ఓటర్లు, ఆశా వర్కర్లు, అంగనవాడి వర్కర్లు, ఆయా బూతుల ఏజెంట్లు, నాయకులు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం జూలై 14 లోపల పూర్తి కావాలని లేకుంటే జూలై 21 విడుదల అయ్యే ముసాయిధ జాబితాలో ఓట్లు గల్లంతయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. మీఓటు మీహక్కు మీబాధ్యత గుర్తుంచుకోండన్నారు. ఇంకా ఐదు రోజులు కాల వ్యవధి ఉంది కావున మీ ఓటుని మీరు త్వరబడి కాపాడుకోండన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వీరమ్మ, ఎంపీడీవో ఎం గోపాల్, వీఆర్వోలు, బిఎల్ఓలు, వీఆర్ఏలు, కార్యదర్శులు, బిఎల్ ఏలు, ఓటర్లు, నాయకులు ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పోర్టబుల్ ఎక్స్‌రే మిషన్



**పామిడి - సూర్య వాస్తవం :** స్థానిక పామిడి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా టీబి ముక్త భారత్ అభియాన్ 2.0లో భాగంగా గురువారం పోర్టబుల్ ఎక్స్రే మిషన్‌తో ఐ రిస్క్ జోన్ ప్రజ లకు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. దీనివల్ల టిబి వ్యాధిని ముందే కనుగొనేందుకు ఈ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మహేష్ కుమార్, శివకార్తీక్ రెడ్డి, ఎద్దులపల్లి పీహెచ్సీ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుధాకర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రధాన సభ్యులు చిలకల రాజగోపాల్, హెడ్ నర్స్ శివకుమారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన
# హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే

**- బాకే హాబిబుల్లా వైసీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు**



**అనంతపురం - సూర్య వాస్తవం :** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు కోసం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో తమ ఓటు హక్కు ధ్రువీకరణకు పౌరుడి కి అధికారులు సంపూర్ణ అవకాశం కల్పించాలని అదే విధంగా భవిష్యత్తులో సర్వేల పెరిట వచ్చే ఇబ్బందులను తొలగించేందుకు ఉచితంగా సమగ్ర ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్‌ను (సమగ్ర కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం) రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలి లని బాకే హాబిబుల్లా ఒక పత్రికా ప్రకటనలో డిమాండు చేసారు పవిత్ర భారత రాజ్యాంగం దేశ పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలతో పాటు స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన భారత ఎన్నికల సంఘంపై కూడా ఉందని వైస్సార్సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబిబుల్లా స్పష్టం చేశారు కేంద్ర ఎన్నికల సంఘం ఓటు హక్కు ధ్రువీకరణలో భాగంగా చేపట్టిన ఎస్ఐఆర్ కోసం ఇచ్చిన ఎన్యూ మరేషన్ పత్రాలలోని ప్రశ్నలు సామాన్య ప్రజలను తీవ్ర గందరగోళానికి గురి చేస్తున్నాయ ని బాకే హాబిబుల్లా ఆందోళన వ్యక్తం చేశారు 2002లో మీకు ఓటు ఉందా అప్పుడు మీ కుటుంబ సభ్యుల ఓట్లు ఎక్కడ ఉన్నాయి వాటి నియోజకవర్గం నంబర్ పార్ట్ నంబర్ వరుస సంఖ్య ఎంత ఇలాంటి క్లిష్టమైన ప్రశ్నలతో కూడిన పత్రాలను తొందరగా నింపి ఎన్నికల సంఘం వారు ఇచ్చిన గడువులోగా ఇవ్వకపోతే ఓటు హక్కు కోల్పోఏ ప్రమాదం ఉందని హెచ్చరించడం సరి కాదన్నారు మన దేశంలో అత్యధిక శాతం మంది పేద మధ్య తరగతి వర్గాల వారే ఉన్నారని ఆయన గుర్తు చేశారు రోజువారీ కూలీ పనులకు వెళ్లే సామాన్య ప్రజలు పొట్టకూటి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన కార్మికులు ప్రస్తుత సర్వేలో తమ ఓటు హక్కును నిరూపించుకోవ డానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తు లో ఇలాంటి సర్వేల సమస్య సాధనకు కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రతి కుటుంబం యొక్క మొత్తం సమాచారాన్ని తెలిపే ఒక సమగ్ర ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ ను ఉచితంగా పౌరులకు జారీ చేయాలి లని బాకే హాబిబుల్లా కోరారు. గతంలో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం జగనన్న సురక్ష పేరుతో ప్రజల ఇంటి వద్దకే ఉచితంగా అన్ని అధికారిక పత్రాలను అందించిన సంగతిని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారికంగా అందించే ఈ సర్టిఫికెట్ ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వాలు నిర్వహించే ఎలాంటి సర్వేలకైనా ప్రజలు దేశంలో ఎక్కడ ఉన్నా ఏ రాష్ట్రంలో ఉన్నా తమ కుటుంబ వివరాలను అధికా రులకు సులభంగా తెలియజేసే అవకాశం లభిస్తుందని వివరించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చే రాజకీయ పార్టీలు తమ సిద్ధాంతాలు ప్రణాళికల కోసం సర్వేలు చేసుకోవచ్చని అయితే ఇలాంటి సమ యంలో పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన పౌరుల హక్కులకు భంగం వాటిల్లకూడదని హితవు పలికారు భవిష్యత్తు లో భవిత రాలకు ఎలాంటి సమస్య రాకుండా సమస్య సాధనకు రాష్ట్ర ప్రభు త్వం తక్షణమే స్పందించి ఇంటి యజమాని ఇచ్చిన కుటుంబ సమగ్ర సమాచార ప్రమాణ పత్రాన్ని (డిక్లరేషన్) అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేసి పౌరుల ప్రయోజనార్థం సమగ్ర ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్‌ను పంపిణీ చేయాలని బాకే హాబిబుల్లా డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడొద్దు: ఏఐఎస్ఎఫ్

**- రాగులపాడు గురుకులంలో పాముల బెడదపై ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గపర్తి చందు ఆగ్రహం**



**ఉరవకొండ - సూర్య వాస్తవం:** వజ్రకరూరు మండలం రాగుల పాడు ఎస్టీ గురుకుల పాఠశాలలో వరుసగా పాములు ప్రత్యక్షమవుతున్న ఘటనలపై ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గపర్తి చందు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాణ భద్రతను గాలికొది లేసిన విద్యాశాఖ, గురుకుల శాఖ అధికారుల నిర్లక్ష్యం క్షమించరానిదన్నారు. ఇటీవల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి తులసి నాయక్ పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఆ ఘటన మరువక ముందే గురు వారం మరోసారి పాఠశాల ఆవరణలో నాగుపాము కని పించడం అధికారుల బాధ్య తారాహిత్యానికి నిదర్శనమని మండి పడ్డారు. ఒక విద్యార్థి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నా, పాఠశాల ఆవరణలోని పొదలు, కలుపు మొక్కలను శుభ్రం చేయకపోవడంపై ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. భయంలో గిరిజన విద్యార్థులు చదువు కోసం గురుకులాలకు వచ్చిన పేద, గిరిజన విద్యార్థులు ఇప్పుడు ప్రతి రోజు ప్రాణభయంతో గడపాల్సిన పరిస్థితి నెలకొంది. తరగతి గదులకు వెళ్లాలన్నా, హాస్టల్ నుంచి బయటకు రావాలన్నా పాములు ఎదురవుతాయేమోనన్న భయం విద్యార్థులను వెంటాడుతోంది.

**ఏఐఎస్ఎఫ్ డిమాండ్లు:** రాగులపాడు గురుకుల పాఠశాల ఆవరణను వెంటనే పూర్తిగా శుభ్రపరచి పొదలు, కలుపు మొక్కలను తొలగించాలి. పాములు, విష పురుగులు రాకుండా శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలి. నిర్లక్ష్యం వహించిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని అన్ని గురుకుల పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు, ముందే చర్యలు తీసుకోవడమే అధికారుల బాధ్యతని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల భద్రతకు పూర్తి హామీ ఇవ్వాలని, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తగ్గపర్తి చందు హెచ్చరించారు.

## అధునాతన బాండింగ్ మిషన్ ప్రారంభం



**అనంతపురం - సూర్య వాస్తవం :** అనంతపురం పట్టణంలోని స్థానిక గణేష్ కాంప్లెక్స్ లో ఆర్ ఆర్ బాండింగ్ సర్వీసెస్ ను గురువారం ప్రారంభించారు. ఇది అధునాతన ఎలక్ట్రానిక్స్ బాండింగ్ మెషిన్ అని నిర్వాహకులు బాయినేని దామోదర్, నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ బాండింగ్ మిషెన్ రాయల సీమలో కేవలం రెండు మిషె న్లు ఉన్నట్లు ఒకటి తిరుపతి మరియొకటి అనంతపురంలో ఉండడం విశేషం అని తెలిపారు. ఎల్ఈడి ఎల్సిడి ఓఎల్ఈడి టీవీలు స్క్రీన్‌లు అన్ని రకాల డిస్ప్లే సమస్య లకు పరిష్కారం చూపుతుందని దామోదర్ తెలిపారు. రాజా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో గత ముప్పై మూడు సంవత్సరాలుగా నగర ప్రజలకు సేవలందిస్తూ అనుభవజ్ఞు లైన టెక్నీషియన్ల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావడా నికి ఈ పరికరం ఉపయోగపడుతుందని లయన్ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. సాంకేతికను అందిపుచ్చు కొని అనంతపురం నగరానికి కొత్త బాండింగ్ మిషన్ ప్రవేశపెట్టినందుకు ఆంధ్రప్రదేశ్ నిర్వాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.యం సురేష్‌బాబు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విరూపాక్ష రెడ్డి, పౌర స్పందన వేదిక అధ్యక్షులు ప్రొ.జీ వెంకట శివారెడ్డి తదితరులు అభినందించారు.

## ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

**- విద్యార్థి హక్కుల పరిరక్షణే ధ్యేయం**

**- దేశ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలి**

**- అవగాహన సదస్సులో ఏబీవీపీ భాగ్ కన్వీనర్ నిఖిల్ తేజ్**




**ఉరవకొండ - సూర్య వాస్తవం :** స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఏబీవీపీ భాగ్ కన్వీనర్ నిఖిల్ తేజ్ మాట్లాడుతూ, విద్యార్థి లోకానికి ఎదురయ్యే సమస్యల పరిష్కారం, నాణ్యమైన విద్య అందరికీ దక్కడం, యువతలో దేశభక్తిని పెంపొందించడం మరియు వారి వ్యక్తిత్వ వికాసం కోసం ఏబీవీపీ నిరంతరం శ్రమిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. సంస్థ సుదీర్ఘ చరిత్ర, ఆశయాలను వివరిస్తూ. కేవలం చదువుకే పరిమితం కాకుండా, విద్యార్థి హక్కుల పరిరక్షణలో సంస్థ పోషిస్తున్న కీలక పాత్రను, సమాజ శ్రేయస్సు మరియు దేశ నిర్మాణంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా ఎలా వ్యవహరించాలో ఆయన దిశానిర్దేశం చేశారు. జాతీయ పునర్నిర్మాణమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం మరియు ఏబీవీపీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాగులపాడు గురుకులంలో మళ్లీ నాగుపాము కలకలం

**- భయాందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు**




**ఉరవకొండ - సూర్య వాస్తవం :** నియోజకవర్గ పరిధిలోని రాగుల పాడు ఎస్టీ గురు కుల పాఠశా లలో గురు వారం ఉదయం మరోసారి నాగు పాము ప్రత్యక్ష మవడం తో విద్యార్థులు, సిబ్బంది తీవ్ర భయాందోళనకు గుర య్యారు. ఇటీవల ఇదే పాఠశా లలో 9వ తరగతి విద్యార్థి తులసి నాయక్ పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న ఘటన మరువకముందే.. తాజాగా మరో భారీ పాము బయటపడటం కలకలం రేపింది. పామును చూసిన వెంటనే అప్రమత్తమైన సిబ్బంది రాగులపాడు గ్రామానికి చెందిన స్నేక్ క్యాచర్లను పిలిపించారు. వారు నాగుపామును సురక్షితంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణమా**

వరుసగా పాములు కనిపిస్తుండటంతో గురుకులం విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత, పెరిగిపోయిన పొదలు, కలుపు మొక్కలు, సరైన పరిశుభ్రత నిర్వహణ లేకపోవడమే ఇలాంటి ఘటన లకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే భద్రతా చర్యలు చేపట్టాలి. విద్యార్థుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని గురుకులం ఆవరణను పూర్తిగా శుభ్రపరిచి, పొదలను తొలగించాలి. పాములు, విషపురుగులు సంచరించకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి. అధికారులు వెంటనే స్పందించి గురుకులంలో భద్రతా ప్రమాణా లను మరింత కట్టుదిట్టం చేయాలి. స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి గారూ.. సూపర్ సిక్స్‌లో

# మిగిలిన హామీల అమలు ఎప్పుడు?

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**
**- నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పెన్షన్ అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్**



**వేంపల్లె – సూర్య వాస్తవం:** సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటివరకు అమలు కాని ప్రధాన హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారంటూ రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారం లోకి రావడానికి సూపర్ సిక్స్ హామీలే ప్రధాన కారణమని అన్నారు. ఆ హామీలను విశ్వసించి ప్రజలు ఓట్లు వేశారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా కీలక హామీలు ఇంకా అమలు కాకపోవడం నిరాశ కలిగిస్తోందని విమర్శించారు.తులసి రెడ్డి మాట్లాడుతూ, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే సామాజిక పెన్షన్ వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం సరికాదని వ్యాఖ్యానించారు.నిరుద్యోగ భృతి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారం లోకి వచ్చి 25 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. దీంతో ఒక్కో నిరుద్యోగికి సుమారు రూ.75 వేల వరకు బకాయి పడిందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో నిరుద్యోగ భృతి పథకాలు అమల్లో ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం మేనిఫెస్టోలో పొందుపరిచినా అమలు చేయకపోవడం విచారకరమ న్నారు. అదేవిధంగా, ఆడబిడ్డ నిధి కింద 19 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి మహిళకు నెలకు రూ.1,500 అందిస్తామని ప్రకటించినా ఇప్పటి వరకు అమలు కాలేదని తెలిపారు. ఒక్కో మహిళకు రూ.37,500 వరకు బకాయి ఉన్నట్లు ఆయన అన్నారు. అలాగే, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చినా అమలులోకి తీసుకురాలేదని విమర్శించారు. ఈ వర్గాలకు చెందిన అర్హులకు లక్ష రూపాయల వరకు ప్రభుత్వం బకాయి పడిందని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలా కూటమి ప్రభుత్వం కూడా హామీలను విస్మరించవద్దని హెచ్చరించిన తులసి రెడ్డి, వచ్చే ఆగస్టు 1 నుంచి పెండింగ్ బకాయిలతో సహా నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకే పెన్షన్ పథకాలను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.

# మహిళల, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యం

**-గుర్రంకొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**
**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం:** మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పోలీస్ అధికారులకు సూచించారు. గురువారం ఉదయం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లితో కలిసి గుర్రంకొండ పోలీస్ స్టేషన్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, మహిళలు, చిన్నారు లకు సంబంధించిన ఫిర్యాదుల నమోదు, విచారణ పురోగతిని కలెక్టర్, ఎస్పీసమీక్షించారు. మహిళల భద్రతకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును అత్యంత బాధ్యతతో స్వీకరించి, సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఐవీఆర్ఎస్ కాల్స్ నిర్వహణలో మరింత పురోగతి సాధించాలని, కాల్స్ ద్వారా అందిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే బాధితుల ఇళ్లకు వెళ్లి సమస్యలను తెలుసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో బాల్య వివాహాలు, పోక్సో కేసుల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చట్టపరమైన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. మహిళా పోలీసులు గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో మహిళలు, బాలికలు, చిన్నారులకు భద్రత, చట్టాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి కేసు విచారణను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కుటుంబ వివాదాలు, అదృశ్యమైన వ్యక్తుల కేసులు, మహిళల ఫిర్యాదులు తదితర అంశాలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మీ సమస్యలపై పోలీ సులు స్పందిస్తున్నారా! లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది, ముఖ్యంగా మహిళా పోలీసులతో కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి సత్వర సేవలు అందించాలని సూచించారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో సున్నితంగా స్పందిస్తూ బాధితుల్లో ధైర్యం నింపే విధంగా పనిచేయాలని, చట్టాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కృష్ణ మోహన్, వాయల్పాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాఘవరెడ్డి, గుర్రంకొండ ఎస్సై రవీంద్రబాబు, మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బంది తదితరులు సిబ్బంది పాల్గొన్నారు..

## ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వద్దు...

# వెంటనే పరిష్కారం చూపాలి

**- సర్వసభ్య సమావేశంలో అధికారులకు జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి ఆదేశం**
**- తాగునీరు నుంచి వైద్యం వరకు.. ప్రతి అంశంపై అధికారులను నిలదీత**




**వేంపల్లె – సూర్య వాస్తవం:** మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించాలని జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే అంశాలపై వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ శాఖల పురోగతి నివేదికలను సమర్పించారు. ఈ సందర్భంగా తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి దీపాలు, ఆరోగ్యం, సీజనల్ వ్యాధులు వంటి సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు, సిబ్బంది అందుబాటు, మౌలిక వసతులపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జోయల్ వెస్లీని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన వేంపల్లె మండలానికి వైద్యం కోసం వేలాది మంది వస్తున్నందున, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.గత ఆరు నెలలుగా విద్యుత్ శాఖలో రెగ్యులర్ ఏఈ లేక రైతులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తావించిన జడ్పీటీసీ, ఈ సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఎస్సై తాహిర్ హుస్సేన్‌కు సూచించారు. అలాగే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ జె. శివశంకర్ రెడ్డిని కోరారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, మండలంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ దాదాపు 70 శాతం పూర్తయిందని తెలిపారు. ఓటు తొలగింపుపై అపోహలు అవసరం లేదని, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి బీఎల్ఓలకు



అందజేయాలని సూచించారు. లేనిపక్షంలో ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు కోల్పోయే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.సమావేశంలో ఎంపీడీవో కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారం పైనే ప్రధానంగా చర్చ జరగడం విశేషం.

# గర్భిణులు బలవర్ధక ఆహారాన్ని తీసుకోవాలి

**- గైనకాలజిస్ట్ మౌనికారెడ్డి**



**బ్రహ్మంగారిమఠం– సూర్య వాస్తవం:** సూర్య వాస్తవం జూలై 9:గర్భిణీ స్త్రీలు కడుపుతో ఉన్న సమయంలో బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని గైనకాలజిస్ట్ మౌనికారెడ్డి సూచించారు. ప్రతినెల 9వ తారీఖున స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహిస్తున్న ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పి.ఎం.ఎస్.ఎం.ఎ) ప్రోగ్రాంలో భాగంగా స్థానిక డాక్టర్ సంపత్ కుమార్ ఆహ్వానం మేరకు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించేందుకై కడపలోని ధ్రువ హాస్పిటల్ నుంచి స్వచ్ఛందంగా గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనికారెడ్డి బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసి గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ముఖ్యంగా రక్తహీనతను పెంపొందించేందుకై ఐరన్ మాత్రలు వాడాలని,ఇవి మనం తిను ఆహారంలోకి బెండకాయలను చేర్చుకోవాలని,అలాగే బెల్లంతో తయారు చేయు వేరుశనగ ముద్దలను తినాలని సూచించారు. అలాగే పాలు, గుడ్లు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆమె తెలియ జేశారు. ఏదైనా సమస్యలు వచ్చిన వెంటనే స్థానిక వైద్యశాలకు వచ్చి డాక్టర్ సలహాతో మందులను తీసుకోవాలని ఆమె సూచించారు. అలాగే స్థానిక డాక్టర్ సంపత్ కుమార్ గర్భిణులకు పౌష్టికాహారమైన గుడ్డును ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పీహెచ్సీ డాక్టర్ సంపత్ కుమార్, హెల్త్ అసిస్టెంట్లు మాధవ, వెంకటరెడ్డి, సిహెచ్వోలు,ఆశ వర్కర్లు, మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12 లోపు ఓటరు ఎన్నిమురేషన్ ఫారమ్స్ సమర్పించాలి

**లక్కిరెడ్డిపల్లె – సూర్య వాస్తవం:** ఈనెల 12 లోపు ఓటర్ ఎన్నిమొరేషన్ ఫారమ్స్ ను స్థానిక తహసిల్దార్ కార్యాలయముకు సమర్పించాలని తాహసిల్దార్ క్రాంతి కుమార్ తెలియజేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎఆతీ) కార్యక్రమంను మరింత వేగవంతం చేయాలని బిఎల్‌వోలకు ఆయన సూచించారు. అర్హత గల ప్రతి ఒక్క ఓటరు వివరాలను ధ్రువీకరించుకోవాలని ఖచ్చితమైన పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించడం జరుగు తుందన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో మొత్తం 26,929 ఎన్నుమరేషన్ ఫారాలు అందగా, ఇప్పటివరకు 21,733 ఫారాలు మాత్రమే పంపిణీ చేసి తిరిగి సేకరించడం జరిగింది అన్నారు. ఇంకను 5 వేలు ఎన్యుమరేషన్ ఫారాలు ఓటర్ల నుండి తమ కార్యాలయానికి అందాల్సి ఉందనే విషయాన్ని తెలిపారు. బిఎల్‌వోలు ఉదయం నుండి సాయంకాలం వరకు ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారంలు పంపిణీ, సేకరణ, డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అన్నారు. అయినప్పటికీ కొంతమంది ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం మరికొందరు ఫారమ్స్ సమర్పించడంలో ఆలస్యం చేయడం, మరికొందరు 2002 ఓటరు జాబితాకి సంబంధించి పాత ఓటర్ వివరాలు లేదా కుటుంబ సభ్యులు వివరాలు తెలియజేయ కపోవడం వంటి కారణాల వల్ల ప్రక్రియలో జాప్యం జరుగు తుందన్నారు. గడువులోపు ఎన్యుమరేషన్ ఫారాలు ఇవ్వకపోతే ఓటర్ల జాబితాలో వారి ఓటరు వివరాలను చేర్చకపోవచ్చునని కావున ప్రతి ఒక్కరూ తమ వద్ద ఉన్న ఎన్యుమరేషన్ ఫారంస్ ను బి ఎల్ వో లకు అందజేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్,బిఎల్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు సురక్షితంగా ఉండాలంటే చదువుతోపాటు పది సూత్రాలనుపాటించండి



**పామిడి – సూర్య వాస్తవం :** పామిడి పట్టణంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రామకుమార్ గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభయ– భవిత ఫౌండేషన్ చైర్మన్ బాలచంద్ర గురూజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు సురక్షితంగా ఉండాలంటే భవిష్యత్తు ప్రణాళికలు, నియమ నిబంధన అంశాలలో భాగంగా అప్రమత్తంగా ఉండాలి, భద్రత కోసం సామాగ్రి ఉండాలి, కష్టతరంలో సాయం కోరడం, అరాచక దుష్టశక్తుల నుంచి రక్షింప బడుటకు గట్టిగా అరవండి, అనుచిత స్పర్శ వద్దు, నిర్భయంగా మాట్లాడండి, నీవే ఒక అనంతశక్తివి,ప్రతిఘటించండి బాధలను పంచుకోండి సంప్రదించండి ఈ అంశాలను ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాటిస్తే జీవిత భవిష్యత్తుకు డోకా ఉండదని విద్యార్థులకుఆయన బోధించారు. ఈ కార్యక్రమంలో బాలచంద్ర గురూజీ, ప్రధానోపాధ్యాయులు కె రామ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ కుట్రలు పన్నుతున్నాడు

- కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు తగువు
- సమాజంలో అశాంతిని సృష్టించే వారిని తరిమి కొట్టాలి : ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం – సూర్య వాస్తవం**

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ సమాజంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నించే వారిని ప్రజలే తరిమి కొట్టాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. గుమ్మగట్ట మండలం బేలోడు గ్రామంలో గురువారం నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నప్పటికీ, వైసీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సమాజంలో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసే కుట్రపూరిత శక్తులకు వారు అండగా నిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు. వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆపార్టీ నాయకులు పదేపదే అధికార పార్టీ నేతలపై బురద చల్లుతూ దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో పాటు హిందూ దేవతలు, సంప్రదాయాలపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘవిద్రోహ శక్తులకు వత్తాసు పలికే ఇలాంటి నేతలకు తగిన బుద్ధి చెప్పకపోతే మళ్లీ మళ్లీ నిరాధారమైన ఆరోపణలను చేస్తూనే ఉంటారని తెలియజేశారు. అధికారంలో ఉన్న తాము ఏదైనా చేస్తే... అధికారాన్ని అడ్డుపెట్టుకొని చేశారని అబాండాలు వేస్తారన్నారు. అదే ప్రజలు ఒకసారి తిరగబడితే మళ్లీ మన జోలికి రారని సూచించారు. ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేసే వారికి మీరే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రజల ఆదరణ, ఆశీస్సులే కూటమి ప్రభుత్వానికి అతిపెద్ద బలమని, ప్రజల మద్దతు ఉన్నంతకాలం రాష్ట్ర అభివృద్ధిని ఏ శక్తి అడ్డుకోలేదని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థులను అన్ని స్థానాల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



రైతుల హక్కులను హరించే విధంగా వైకాపా ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనే చీకటి చట్టాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేయడం జరిగిందన్నారు. భూ యజమానికి తన సొంత పొలంపై సర్వ హక్కులు కల్పిస్తూ మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రైతుల ఫోటోతో పాటు రాజముద్ర కలిగిన ఈ పాస్‌పుస్తకాలు భూ యాజమాన్యానికి మరింత భరోసా కల్పిస్తాయని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాలువ సన్నన్న, యూనిట్ ఇంఛార్జి బేలోడు సంజీవ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ధానవేంద్ర, కెపి దొడ్డి నాగరాజు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కురుబ గిరిమల్లప్ప, తాళ్లకేర వెంకటేశులు, మాజీ సర్పంచ్ నాగరాజు, సత్యనారాయణ,కాలువ నాగరాజు,రాము, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాజ ముద్రతో కూడిన పట్టాదారు పుస్తకాలను పంపిణీ చేసిన సీఎం

- సభా ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి సీఎం



**బనగానపల్లె – సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లా బనగానపల్లిలో మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజ ముద్రతో కూడిన పట్టా దారు పుస్తకాలను పంపిణీ చేసిన సీఎం ప్రతీ నెలా 9 తేదీన రీ సర్వే ప్రక్రియ పూర్తైన గ్రామాల్లో రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటున్న సీ ఎం రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 6867 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ పూర్తి చేసి 29 లక్షల పట్టా దారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన కూటమి ప్రజా ప్రభుత్వం వచ్చే ఏడాది మార్చి నాటికి మిగిలిన 9,929 గ్రామాల్లోనూ సర్వే పూర్తి చేసి 64,43 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేయాలని లక్ష్యం నిర్దేశించుకున్న ప్రభుత్వం బనగానపల్లిలో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూఖ్, ఎంపీ బైరెడ్డిశబరి, జిల్లా ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ కార్యక్రమాల గురించి వివరించారు.సభా ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, వాటి ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల వివరాలను పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి

- డోన్ అభివృద్ధి, ప్రజా సంక్షేమంపై సీఎం దృష్టికి కీలక అంశాలు



**డోన్ – సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “మీ భూమి – మీ హక్కు” ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నంద్యాల జిల్లా బనగానపల్లెకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు హెలిప్యాడ్ వద్ద డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.అనంతరం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి డోన్ నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల విస్తరణ, తాగునీరు, రహదారులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరింత సహకారం అందించాలని ఆయన కోరినట్లు సమాచారం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డోన్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నూలులో “హైకోర్టు బెంచ్” ఏర్పాటు చేయాల్సిందే ...!

- పత్తికొండలో కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం :** కర్నూల్లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాల్సిందేనని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు, సీనియర్ న్యాయవాదులు కారప్ప, గోపాల్ రెడ్డి, యల్లారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు ఆధ్వర్యంలో కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బనగానపల్లి లో జరిగే బహిరంగ సభలో కర్నూల్ హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగంగా ప్రకటన చేయాలని తెలిపారు. రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలని, అలాగే జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ 10000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కర్నూలు జిల్లాలోని అన్ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి నిరసనలు తెలుపుతున్నారని వివరించారు. అందులో భాగంగా ఈ నెల 10 తేదీ కూడా పత్తికొండ కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు మల్లికార్జున, నాగేష్, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, హుళ్తేన్న, నాగభూషణం రెడ్డి, పంపాపతి, సూరాజ్, ప్రసాద్, మహేష్, లక్ష్మన్న, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్, వాసు, అరుణ్, వలి, మధు, రాజాక్, సాంబ, హరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


## శానిటేషన్ మేస్త్రి, సిబ్బంది పట్టించుకోరా

- దుర్వాసన వెదజల్లుతున్న రహదారి
- రోడ్డుపై పొంగిపొర్లుతున్న మురికీ నీరు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు అధికారులు



నంద్యాల– సూర్య వాస్తవం : నంద్యాల పట్టణం స్టేట్ బ్యాంక్ కాలనీ నుంచి బాలాజీ కాంప్లెక్స్ కు వెళ్ళే అడ్డదారిలో మురుగు నీరు జలపాతంలా కనిపిస్తుంది. ఆ ప్రాంతంలో కాల్వల నిర్మాణం సరిగా లేకపోవడం,శానిటేషన్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో రోడ్డు పై మురుగునీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నేళ్లుగా ఆ ప్రాంతంలో కాల్వ నిర్మాణాలు లేకపోవడంతో మురుగునీరు వల్ల సి.సి.రోడ్డు కింద మట్టి లేకపోవడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి.ఆ ప్రాంతంలో కాల్వల నిర్మాణం చేపట్టాలని అప్పటి కౌన్సిలర్ పలుమార్లు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చినా పలితం లేదు.ప్రభుత్వం సచివాలయాలు ఏర్పాటుచేసిన అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పట్టించుకోకపోవడం విశేషం.శానిటేషన్ సిబ్బంది,మేస్త్రి,సచివాలయ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు.ఆ ప్రాంతంలో ఐటీఐ,ఒక ప్రవేటు పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.దగ్గరి రహదారి కావడంతో ప్రజలు ఇటువైపు వెళుతూ మురుగు నీరు ఉన్న వాహనాలతో అలాగే వెళుతున్నారు. మురుగునీరు ఇలా ఉంటే రోగాలు రావా. పట్టణంలో వర్షాకాలం ప్రధాన రహదారుల్లో పూడికలు తీస్తారు. సమస్యలు ఉన్న ప్రాంతంలో మాత్రం పట్టించుకోకపోవడం విశేషం. శానిటేషన్‌లో అధికారులు,సిబ్బంది ఉన్నారా లేదా అని ప్రజలు చర్చించుకోవడం విశేషం.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన సీడ్స్ చైర్మన్



**డోన్ – సూర్య వాస్తవం:** గతంలో డోన్ నియోజకవర్గంకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలని కోరుతూ వినతిపత్రం అందించిన రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి బుధవారం బనగానపల్లెలో మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతు హక్కులు మరింత భరోసా కల్పించే దశగా రాజముద్ర తో ముద్రించబడిన పట్టాదారు పాస్ పుస్తకముల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గంకు టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత నేరవేరుస్తామన్నా హామీలు జలదుర్గం మండలం చేస్తామని ఇచ్చిన హామీ గురించి గుండాల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్న హామీ గురించి. నియోజకవర్గ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వివరించి ఇచ్చిన హామీలు నేరవేర్చాలని కోరుతూ వినతిపత్రంను అందజేశారు.

## హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జిలను పెంచిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

- వై.నాగేశ్వర యాదవ్, ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**డోన్ – సూర్య వాస్తవం:** బనగానపల్లెలో మీ భూమి – మీ హక్కు కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన మన ప్రియతమ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని స్వాగతం పలికి ఈనెల 26, 27 తేదీలలో ఢిల్లీలో నిర్వహించే బీసీల సమస్యలపై సెమినార్ కార్యక్రమం గురించి ఆహ్వాన కరపత్రికను అందజేసి మన రాష్ట్ర ఎంపీలు విచ్చేసి బీసీలకు మద్దతు తెలిపేలా తమరు వారికీ తెలియజేయవలసిందిగా అభ్యర్థించడం జరిగింది.

ఏపీలో గల హాస్టల్లో చదివే విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచినందుకు, గురుకుల పాఠశాలలను మంజూరుచేసి బీసీలకు అండగా నిలిచిన విద్యాశాఖ మంత్రినారా లోకేష్ బాబు కి, బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సరితమ్మ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డీసీఎంస్‌లో ఉన్న పరిస్థితులను ప్రస్తుత ఎస్ఐఆర్, రాజకీయ పరిస్థితులను వివరించారు.

# అమెరికాలో 'లెనిన్' గ్రాండ్ ప్రీమియర్స్ నేడే!

- అక్కినేని అఖిల్ కొత్త సినిమా 'లెనిన్'
- యూఎస్ఏలో నేటి నుంచి గ్రాండ్ ప్రీమియర్ షోలు
- మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వం
- భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించిన చిత్రం
- సితార, అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మాణంలో భాగం




అక్కినేని అఖిల్ హీరోగా నటించిన కొత్త చిత్రం 'లెనిన్' అమెరికాలో సందడి చేసేందుకు సిద్ధమైంది. ఈ సినిమా గ్రాండ్ ప్రీమియర్ షోలు నేడు (జులై 9) యూఎస్ఏలో ప్రదర్శించనున్నారు. విభిన్నమైన టైటిల్‌తో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. కాగా, ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రేపు (జులై 10) రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహించగా, అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్సం సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. అక్కినేని నాగార్జున ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం విశేషం. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. యూఎస్ఏలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ శ్లోక ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేస్తోంది. "ది వరల్డ్ ఆఫ్ లెనిన్ ఈజ్ వెయిటింగ్ ఫర్ యూ" అనే ట్యాగ్‌లైన్‌తో ప్రచారం నిర్వహిస్తున్నారు. అన్ని రకాల పాసులు చెల్లుబాటు అవుతాయని, ప్రేక్షకులు టికెట్లు బుక్ చేసుకోవాలని చిత్ర యూనిట్ కోరింది. ప్రస్తుతం అమెరికాలోని తెలుగు ప్రేక్షకులు 'లెనిన్' ప్రపంచాన్ని థియేటర్లలో వీక్షించేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు.



# 'మైసా' కోసం రష్మిక సాహసం.. అండర్‌వాటర్‌లో భారీ ఫైట్!

- 'మైసా' చిత్రం కోసం అండర్‌వాటర్ ఫైట్ పూర్తి చేసిన రష్మిక
- ఇండియన్ సినిమాలో ఇదే తొలి ఫిమేల్ అండర్‌వాటర్ ఫైట్ సీక్వెన్స్
- డూప్ లేకుండా రెండు రోజుల్లో 20 గంటల పాటు చిత్రీకరణ
- తన కెరీర్‌లోనే ఇది అత్యంత సవాలుతో కూడిన పని అన్న నటి
- గిరిజన యువతి పాత్రలో యాక్షన్ థ్రిల్లర్‌తో రానున్న రష్మిక

ప్రముఖ కథానాయిక రష్మిక మందన్న తన తదుపరి చిత్రం 'మైసా' కోసం ఒక అరుదైన సాహసాన్ని ప్రదర్శించారు. భారతీయ చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా ఒక కథానాయిక నీటి అడుగున భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను పూర్తి చేయడం విశేషం. ఈ ఉత్కంఠభరిత ఘట్టాన్ని ఎటువంటి డూప్ సహాయం తీసుకోకుండా రష్మిక స్వయంగా పూర్తిచేయడం గమనార్హం. ఈ విషయాన్ని తెలియజేస్తూ రష్మిక గురువారం సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికర పోస్ట్‌ను పంచుకున్నారు. "నా కెరీర్‌లో ఇంతకంటే సవాలుతో కూడిన పని ఇప్పటివరకు చేయలేదు. ఈ చిత్రం కోసం మేం ఎంతో శ్రమిస్తున్నాం, ఇదే నాకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తోంది" అని పేర్కొంటూ స్విమ్మింగ్ పూల్‌లో ఉన్న ఒక చిత్రాన్ని షేర్ చేశారు. రెండు రోజుల వ్యవధిలో దాదాపు 20 గంటల పాటు నీటి అడుగున ఈ హై-ఇంటెన్సిటీ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించినట్లు చిత్ర బృందం వెల్లడించింది. రవీంద్ర పుల్ల దర్శకత్వంలో 'మైసా' చిత్రం ఒక ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. గిరిజన నేపథ్యంతో సాగే ఈ కథలో రష్మిక ఒక గోండు గిరిజన యువతిగా అత్యంత శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. "భారతీయ యాక్షన్ సినిమాలలో ఇది ఒక నూతన అధ్యాయం" అని చిత్ర నిర్మాణ సంస్థ అన్‌ఫార్ములా ఫిల్మ్స్ పేర్కొంది. ఈ విశిష్ట పాత్ర కోసం రష్మిక బ్యాంకాక్‌లో ప్రత్యేకంగా స్టంట్ శిక్షణ కూడా పొందారు. ఈ సినిమా టీజర్ అప్‌డేట్‌ను త్వరలోనే వెల్లడించనున్నట్లు, ఈ ఏడాదే చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది.



# సెన్సార్ అడ్డంకులు దాటిన 'జన నాయగన్'.. జూలై 24న విజయ్ సినిమా?

- సెన్సార్ పూర్తి చేసుకున్న విజయ్ 'జన నాయగన్'
- మూడు గంటల నిడివితో రానున్న పొలిటికల్ డ్రామా
- జూలై 24న థియేటర్లలోకి వచ్చే అవకాశం
- నెలల తరబడి ఉన్న అడ్డంకులు తొలగిపోవడంతో ఫ్యాన్స్ హ్యాపీ

తమిళనాడు ముఖ్యమంత్రి, ప్రముఖ నటుడు విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్' విడుదలకు ఎదురైన ప్రధాన ఆటంకాలు తొలగిపోయాయి. పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం తాజాగా సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్ జారీ చేయడంతో, విడుదలకు మార్గం సుగమమైంది. ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామా నిడివి 183 నిమిషాలుగా (3 గంటల 3 నిమిషాలు) ఖరారైంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయికగా నటించగా, మమితా బైజు, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమైన ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. జూలై 24న ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే, దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. నిజానికి ఈ సినిమాను 2026 జనవరి 9న సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని తొలుత భావించారు. అయితే, సెన్సార్ సమస్యలు, న్యాయపరమైన చిక్కులు, సీబీఎఫ్‌సీ రివైజింగ్ కమిటీ సమీక్ష వంటి కారణాల వల్ల విడుదల వాయిదా పడుతూ వచ్చింది. చిత్రంలో కొన్ని మార్పుల చేసిన అనంతరం బోర్డు ఈ సినిమాకు 'ఏ' రేటింగ్ కేటాయించినట్లు సమాచారం.



# చావో రేవో పోరులో టాస్ గెలిచిన టీమిండియా.. సిరీస్ ఆశల కోసం జట్టులో కీలక మార్పులు

ఇంగ్లండ్‌తో నాలుగో టీ20లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్-సిరీస్‌లో 2-0తో వెనుకబడిన టీమిండియాకు ఇది డూ ఆర్ డై మ్యాచ్
గాయాల కారణంగా హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి ఔట్-వారి స్థానంలో వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ జట్టులోకి-భారత ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు ఇది 100వ టీ20 అంతర్జాతీయ మ్యాచ్



ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇప్పటికే 2-0తో వెనుకబడిన భారత జట్టు, సిరీస్‌లో నిలవాలంటే తప్పక గెలవాల్సిన నాలుగో మ్యాచ్‌కు సిద్ధమైంది. బ్రిస్టల్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో గురువారం జరుగుతున్న ఈ కీలక పోరులో భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సిరీస్ ఆశలు సజీవంగా ఉంచుకోవాలంటే ఈ మ్యాచ్‌లో గెలుపు టీమిండియాకు అత్యంత కీలకం. ఈ మ్యాచ్ కోసం భారత జట్టులో రెండు తప్పనిసరి మార్పులు చోటు చేసుకు న్నాయి. గత మ్యాచ్‌లో ఆడిన పేసర్ హర్షిత్ రాణా, స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తొడ కండరాల గాయాల (హ్యామ్‌స్ట్రింగ్) కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమయ్యారు. వారి స్థానంలో ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్, పేసర్ ప్రసిధ్ కృష్ణ తుది జట్టులోకి వచ్చారు. ఈ మ్యాచ్ భారత స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు ఎంతో ప్రత్యేకం. ఇది అతనికి 100వ అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కావడం విశేషం. టాస్ గెలిచిన అనంతరం కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, "ఇది మాకు కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్, మేము అదే పట్టుదలతో ఆడతాము. మా జట్టులో దూకుడుకు కొదవలేదు, కానీ ప్రణాళికలను ఆశించిన స్థాయిలో అమలు చేయలేకపోయాము. ఈరోజు ఒక కొత్త ఆరంభం. కుర్రాళ్లంతా మంచి ఉత్సాహంతో ఉన్నారు. మేము సానుకూల దృక్పథంతో ఆడాలనుకుంటున్నాం, కానీ పరిస్థితులను కూడా అంచనా వేయాలి. వికెట్ స్వభావానికి, గాలి వేగానికి అనుగుణంగా ఆడితే కచ్చితంగా మంచి ఫలితాలు సాధిస్తాం" అని ధీమా వ్యక్తం చేశాడు. మరోవైపు, ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ మాట్లాడుతూ.. తాము కూడా టాస్ గెలిస్తే బ్యాటింగ్ ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. "పిచ్‌పై పచ్చిక సమానంగా ఉంది. గత మ్యాచ్‌లో మేము అద్భుతంగా ఆడాము, పరిస్థితులకు త్వరగా అలవాటుపడ్డాం. జట్టులో సమన్వయం బాగుంది. ఈ మ్యాచ్ గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకోవాలనుకుంటున్నాం. గత మ్యాచ్ ప్రదర్శననే పునరావృతం చేస్తాం" అని తెలిపాడు. ఇంగ్లండ్ జట్టులో లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ లియామ్ డాసన్ స్థానంలో లెగ్ స్పిన్నర్ రెహాన్ అహ్మద్‌కు చోటు కల్పించారు.

తుది జట్లు:
భారత్: అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ.

ఇంగ్లండ్: ఫిలిప్ సాల్ట్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జాకబ్ బెథెల్, టామ్ బాంటన్, శామ్ కర్రన్, విల్ జాక్స్, రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, జోష్ టంగ్.



# విజయంతో ముగిస్తారా?

- నేటి నుంచి భారత్, ఇంగ్లాండ్ మహిళల ఏకైక టెస్టు
- మధ్యాహ్నం 3.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

**లార్డ్స్ (లండన్) :** ఈ ఏడాది మేలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమ్ ఇండియా మహిళల జట్టు.. ఇంగ్లాండ్‌పై తొలి టీ20లో విజయంతో టూర్‌ను ఘనంగా ఆరంభించింది. ఆ తర్వాత టీ20 సిరీస్‌లో ఓటమి, టీ20 ప్రపంచకప్ నుంచి గ్రూప్ దశలోనే నిష్క్రమించటం హర్మన్‌ప్రీత్‌సేనకు కుంగదీసింది. సుదీర్ఘ ఇంగ్లాండ్ పర్యటనను రెడ్‌బాల్ ఫార్మాట్‌తో ముగించనున్న బారత్ నేటి నుంచి ఆతిథ్య ఏకైక టెస్టులో ఇంగ్లిశ్ అమ్మాయిలతో తలపడనుంది. విజయంతో ఇంగ్లాండ్‌ను మొదలెట్టిన భారత్.. విజయంతోనే ముగిస్తారా? లేదంటే.. మరో ఓటమితో ఇంటిబాట పడతారా? అనేది చూడాలి. భారత్, ఇంగ్లాండ్ మహిళల ఏకైక టెస్టు నేటి నుంచి లార్డ్స్‌లో ఆరంభం కానుంది. భారత కాలమానం ప్రకారం మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ఆరంభం కానుంది.

**మనోళ్లదే పైచేయి!**

టెస్టుల్లో ఇంగ్లాండ్‌పై భారత్‌కు మంచి రికార్డుంది. 2023లో జరిగిన ఏకైక టెస్టులోనూ భారత్ విజయం సాధించింది. ఇంగ్లాండ్‌తో చివరి ఐదు టెస్టుల్లో మూడింట భారత్ గెలుపొందగా.. రెండు టెస్టులు డ్రాగా ముగిశాయి. టీ20 ప్రపంచకప్ ఓటమి నుంచి బయటపడి.. టెస్టుల్లో సత్తా చాటేందుకు అమ్మాయిలు ఎదురుచూస్తున్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, హర్లిన్ డియోల్, రిచా ఘోష్, స్నేహ్ రానా, షెఫాలీ వర్మలు భారత్‌కు బ్యాట్‌తో కీలకం కాన్నారు. దీప్తి శర్మ, క్రాంతి గౌడ, శ్రీ చరణి, రేణుక సింగ్‌లు బంతితో కీలక పాత్ర పోషించనున్నారు. మరోవైపు ఇంగ్లాండ్ అమ్మాయిలు సైతం నైరాశ్యంలోనే ఉన్నారు. టీ20 ప్రపంచకప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైన ఇంగ్లాండ్... ఏకైక టెస్టులో విజయంతో ఊరట పొందాలని చూస్తోంది. నటాలీ సీవర్ బ్రంట్, టామీ బ్యూమోంట్, లారెన్ బెల్, ఆమీ జోన్స్, హీథర్ నైట్, సోఫి ఎకెలస్టోన్‌లు ఆతిథ్య ఇంగ్లాండ్‌కు కీలకం కానున్నారు.

## ప్రిన్సిపాల్ రిపోర్టులు పరిగణలో తీసుకొని

# సిబ్బందిని తొలగిస్తారా?

## "ఎస్సీ కమిషన్ ఫైర్"




**దొరవారిసత్రం - సూర్య వాస్తవం:** సిబ్బందిపై చర్యలు చేపట్టేందుకు అన్ని కోణాల్లో ఆలోచించి ఎందుకు చర్యలు చేపట్టలేదు, ప్రిన్సిపాల్ పంపిన రిపోర్టులు పరిగణలో తీసుకొని సిబ్బందిని తొలగిస్తారా అంటూ ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతి బాబు, డాక్టర్ గౌతమ్ రాజు, మేకల బిక్షపతిలు బిసి గురుకులాల డిప్యూటీ సెక్రటరీ పై ఫైర్ అయ్యారు. దొరవారిసత్రం మండల కేంద్రంలోని బీసీ బాలుర గురుకులంలో గత 8 ఏళ్లుగా గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న ఏడుగురిని సరియైన కారణాలు లేకుండా తొలగించారని సభ్యులు ఫిర్యాదు మేరకు గురువారం ఎస్సీ కమిషన్ విచారణ చేపట్టింది. కమిటీ విచారణ ముందు డిప్యూటీ సెక్రటరీ మాధవయ్య సమయపాలన పాటించకుండా ఆలస్యంగా హాజరు కావడంతో కమిషన్ సభ్యులు మండిపడ్డారు. ప్రభుత్వ సేవకులుగా పనిచేస్తూ సమయపాలన పాటించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. సరియైన కారణాలు లేకుండా, సమగ్ర విచారణ చేపట్టకుండా దళిత గెస్ట్ లెక్చరర్ లను ఆ కారణంగా తొలగించినట్లుగానే తెలుస్తోందన్నారు. విచారణకు హాజరైన డిప్యూటీ సెక్రటరీ మాధవయ్య, జిల్లా కన్వీనర్ మహేశ్వరి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుజీ వన రావు కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానం ఇవ్వలేకపోయారు. ఇంటర్ ఫలితాల్లో అనుకున్న శాతం సాధించలేదని, విద్యార్థులను క్రమశిక్షణలో తప్పుదోవ పట్టిస్తున్నారని, పలు కారణాలపై ఎందుకు సమగ్ర విచారణ చేపట్టలేదని నిలదీశారు. 8 ఏళ్లుగా సక్రమంగా పనిచేస్తూ వారి సబ్జెక్టులలో 90 శాతం పై ఉత్తమ ఫలితాలు సాధించారు కదా! ఎందుకు ఆకారణాలను చూపిస్తున్నారు. జిల్లా కోఆర్డినేటర్ విచారణ నివేదిక కూడా లేదు, ప్రిన్సిపాల్ నివేది కలు పెట్టుకుని సిబ్బందిని తొల గించడం సరియైన విధా నం కాదని సూచిం చారు. తొలగించబడిన దళితుల పొట్ట కొట్టడం సరియైన పద్ధతి కాదని సూచిం చారు. ప్రిన్సి పాల్ ఇచ్చిన నివేదిక, ప్రవర్తన సరిలేదని కొం దరు కార్యదర్శికి పంపిన లేఖలను కూడా పరిశీలించారు. తొల గించబడిన బాధితులకు ఎటు వంటి షోకాస్ నోటీసులు పం పకుండా, సలహాలు సూచ నలు ఇవ్వకుండానే సరాసరి తొలగించడం సరి యైన విధానం కాదని, ఇటువంటి నిర్ణయాలు అధికా రులు తీసుకోవడం ప్రభుత్వ పరిపా లనకు మాయని మచ్చగా ఉంటుందని పేర్కొన్నారు. కమిషన్ సభ్యులు అన్ని కోణాల్లో ఐదు గంటలు పాటు విచారణ చేపట్టారు. అటు అధికారుల నుండి బాధితులతో పాటు వారి వాంగ్మూలం సేకరిం చారు. అనంతరం కళాశాలలో చదువుతున్న విద్యార్థుల నుండి తొలగింప బడిన లెక్చరర్ల పనితీరు, ప్రవర్తన పై ఆరా తీశారు, వారి నుండి ఎల్లికిత పూర్వకం గా నివేదికలు సేకరించారు. ఒకే చోట పని చేస్తున్న సిబ్బంది, లోటుపాట్లు ఏవైనా ఉంటే ప్రిన్సిపాల్ పై సరి చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. విచారణ నివేదికను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి, సంబంధిత అధికారులతో చర్చించి న్యాయ పరమైన నిర్ణయం తీసు కుంటామని, నష్టపోయిన, తొలగింపబడిన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూస్తామని కూడా వెల్లడిం చారు. ఈ కార్య క్రమంలో రాష్ట్రఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీపతి బాబు, డాక్టర్ గౌతమ్ రాజు, మేకల బిక్షం, బిసి గురు కులాల డిప్యూటీ సెక్రటరీ మాధవయ్య, జిల్లా కోఆర్డినేటర్ మహేశ్వరి, ప్రిన్సిపాల్ తిరుపతయ్య, ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుజీ వన రావు, డీఎస్పీ చెంచు బాబు, తహశీల్దార్ రాజేంద్ర, ఎస్ఐ జీవి చౌదరి, పలువురు సిబ్బంది హాజరయ్యారు.



# పదవులు వెతుక్కుంటూ రావు...

## అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపుగా వస్తాయి

- విజయభాస్కర్‌కు లభించిన రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి ఆయన కష్టానికి నిదర్శనం
- కార్యకర్తగా మొదలైన ప్రయాణం
- రాష్ట్ర స్థాయి బాధ్యత వరకు ఎదిగిన విజయభాస్కర్ ప్రస్థానం ప్రతి కార్యకర్తకు స్ఫూర్తి.
- 27 ఏళ్ల పార్టీ సేవకు దక్కిన అరుదైన గౌరవం... బొల్లకాయల విజయభాస్కర్ నియామకం.
- పార్టీ కోసం పనిచేసే ప్రతి నిబద్ధ కార్యకర్తకు విజయభాస్కర్ ప్రయాణం ఒక ప్రేరణ



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బొల్లకాయల విజయ భాస్కర్ నియమితులయ్యా రు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ఈ నియామకాన్ని ప్రకటించారు. గురువారం విజయ వాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విజయ భాస్కర్ మర్యాద పూర్వకంగా పనతల సురేష్‌ను కలిశారు. బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన బొల్లకాయల విజయ భాస్కర్‌ను ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ ఘనంగా సత్కరించారు. పార్టీ కార్యకర్తగా 1999లో బీజేపీలో చేరిన విజయ భాస్కర్, అప్పటి నుంచి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి అంకిత భావంతో పనిచేస్తూ వివిధ స్థాయిల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2002లో ఎస్సీమోర్చా నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, 2004 లోఎస్సీ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీగా సేవలందించారు. అనంతరం 2007లో ఎస్సీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూ టివ్ మెంబర్‌గా, 2011లో ఎస్సీ మోర్చా స్టేట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. 2017లో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించారు. మొదటి నుంచి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు సన్నిహిత అనుచరుడిగా ఉంటూ, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన విజయభాస్కర్‌కు తాజాగా రాష్ట్ర స్థాయి పదవి లభించింది. బీజేపీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ వాటి పరిష్కారానికి విజయభాస్కర్ కృషి చేశారు. పార్టీ పట్ల విధేయత, క్రమ శిక్షణ, సేవా భావాన్ని గుర్తించిన అధిష్టానం ఆయనకు ఈ కీలక బాధ్యతను అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్‌కు, మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గాల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని విజయ భాస్కర్ తెలిపారు. విజయభాస్కర్ నియామకంపై బీజేపీ నాయ కులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టిన నాయకుడి గా బొల్లకాయల విజయభాస్కర్ గుర్తింపు పొందారు.

# చవటకండ్రిగ, టెంకాయతోపులో ఘనంగా 'గుడ్ మార్నింగ్'

- ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కామిరెడ్డి
- ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు
- కామిరెడ్డి సత్యనారాయణరెడ్డితో పాటు జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా పాల్గొన్నారు



**పెళ్లకూరు - సూర్య వాస్తవం:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలు పు మేరకు పార్టీ శ్రేణులు ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతు న్నాయి. ఇందులో భాగంగా పెళ్లకూరు మండలంలోని చవట కండ్రిగ, టెంకాయతోపు గ్రామాల్లో మంగళవారం "గుడ్ మార్నింగ్" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పెళ్లకూరు మండల జడ్పీ టీసీ నన్నం ప్రిస్కిల్లాతో కలిసి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలు, స్థానిక ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులతో ఆప్యా యంగా మమేకమై వారి అభిప్రాయాలను తెలుసు కుంటూ భవిష్యత్తులో కూడా ప్రజలకు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కామిరెడ్డి సత్యనారా యణరెడ్డి మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో భాగ స్వాములు కావడం వైఎస్ఆర్సిపి నాయకుల బాధ్యత అని అన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా మాట్లా డుతూ, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కా రానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువతతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాయకులకు ఘన స్వాగతం పలికారు.





# ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయండి

### - మంత్రి సత్య కుమార్ యాదవ్

**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** విజయవాడ కలెక్టరేట్‌లో ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధి, జిల్లా స్థాయి పరిపాలనా అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్‌తో కలిసి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రతిపాదిత కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పన, వివిధ శాఖల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్ అభివృద్ధి కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. జిల్లా అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయడం, పెండింగ్ అంశాలకు ప్రాధాన్యతనిస్తూ నిర్దేశించిన గడువ ులోపు అన్ని పనులను పూర్తిచేసేలా సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయిం చారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, వేగవంతమైన సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వైద్య శాఖల హెచ్‌ఓడిలతో మంత్రి సత్య కుమార్ యాదవ్ సమీక్ష



**దొరవారిసత్రం - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల హెచ్‌ఓడీలతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమా వేశంలో శాఖల వారీగా బడ్జెట్ వినియోగం, ఆదాయం--వ్యయం, కేంద్ర ప్రాయోజిత పథకాల (సిఎస్ఎస్ )నిధుల విడుదల, ఎస్ఏఎస్ సి ఐ నిధుల పంపిణీ, మానవ వనరుల నిర్వహణ, బడ్జెట్ అంచనాలు, పెండింగ్ ఆర్థిక అంశాలు, అభివృద్ధి పనుల పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలును మరింత వేగవంతం చేయడంతో పాటు నిధుల సమర్థ వినియోగం, శాఖల మధ్య సమన్వయం, పెండింగ్ అంశాల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి అంశంపై నిరంతర ఫాలోఅప్ నిర్వహిస్తూ, నిర్దేశించిన గడువులోపు అన్ని పనులను పూర్తిచేసి శాఖ లక్ష్యాలను సకాలంలో సాధించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్‌తో ఎమ్మెల్యే విజయశ్రీ ప్రత్యేక చొరవ

### - ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ
### - ఉదయం 11 గంటల నుంచి ప్రజల వినతులు.. అధికారులు వెంటనే స్పందించేలా చర్యలు



**పెళ్లకూరు– సూర్య వాస్తవం:** ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారం కల్పించాలనే లక్ష్యంతో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ మరోసారి ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమా న్ని నిర్వహించను న్నారు. శుక్రవారం (జూలై 10) ఉదయం 11 గంటలకు సూళ్లూరు పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరగ నుంది. ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్య లను స్వయంగా తెలుసు కుని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు చేపట్టే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది. ప్రభుత్వ కార్యాల యాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ప్రజలు నేరుగా తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావచ్చని పేర్కొంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, గ్రామీణ నీటి సర ఫరా, వ్యవసాయం, సంక్షేమ పథకాలు, పింఛన్లు, గృహ నిర్మాణం, రేషన్, ఆరోగ్యం, విద్య, రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, ఉపాధి, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించిన వినతులను స్వీకరించనున్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు లో ఎదురవుతున్న ఇబ్బందులు, అర్హులైనప్పటికీ లబ్ధి అందకపోవడం, అధికారుల నిర్లక్ష్యం వంటి అంశాలపై కూడా ప్రజలు ఫిర్యాదులు అందజేయవచ్చని తెలిపారు. అందిన ప్రతి వినతిని నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించి, సమస్యల పరిష్కారంపై నిరంతర పర్యవేక్షణ చేపట్టే విధంగా చర్యలు తీసు కుంటామని ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది. ప్రజల సమస్యలు ఎక్కడా పెండింగ్‌లో ఉండకుండా వేగంగా పరిష్క రించ డమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండ లాలు, గ్రామాలు, వార్డులకు చెందిన ప్రజలు తమ సమ స్యలకు సంబంధించిన పూర్తి వివరాలు, అవసరమైన పత్రాలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యానికి హాజరై వినతి పత్రాలు అందజేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలను ఓర్పుగా విని, ఆయా శాఖల అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయనున్నారని కార్యాల య వర్గాలు పేర్కొ న్నాయి. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS ADDRESS : # DOOR NO-4-29-A-19-12-, DONTHI STREET, MADANAPALLI, ANNAMAYYA, CHITTOOR, ANDHRA PRADESH - 517325. CELL : 9885404140 ( ASSOCIATE EDITOR -Mohammad Shafi Ahamad 9948461699 )